quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476 క్విక్ టుడే తెలుగు దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 213 | శుక్రవారం, ఏప్రిల్ 26 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

తెలంగాణలో

# 12 సీట్లు గెలవాల్సిందే

- రఘునందన్ రావు ను భారీ మెజారిటీతో గెలిపించాలి
- రాష్ట్ర సమగ్రాభివృద్ధి బీజేపీ తోనే సాధ్యం
- రాష్ట్రంలో కనీసం 12 సీట్ల లో బీజేపీ ఎంపీ లను గెలిపించండి
- బీఆర్ఎస్, కాంగ్రెస్ లు దేశాన్ని భ్రష్టు పట్టిస్తున్నాయి
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- నన్ను ఓడించేందుకు విమానాల్లో కుట్రలు : ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు
- సిద్దిపేట లో బీజేపీ విశాల జనసభ
- భారీగా హాజరైన బీజేపీ కార్యకర్తలు




**హైదరాబాద్,(క్విక్ టుడే ) :**

మెదక్ గడ్డ మీద కమలం వికసించడం ఖాయమని, రఘునందన్ రావు భారీ మెజారిటీతో గెలవబోతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. సిద్ది పేట జిల్లా కేంద్రం డిగ్రీ కళాశాల మైదానం లో బీజేపీ విశాల జనసభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా భారతదేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో పరిష్కరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కనీసం 12 ఎంపీ స్థానాలు గెలవాలన్నారు. అయోధ్యలో రామమందిరం నిర్మాణం, కాశ్మీర్ సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నాలుగు నెలలు గడవక ముందే ఢిల్లీ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణను ఏటీఎంగా మార్చారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే అన్నారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో జరిగిన అవినీతిపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ఎంఐఎంకు భయపడి బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ తీసుకొచ్చిన ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేసి ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. మెదక్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు ను భారీ మెజార్టీతో గెలిపించి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు.

**నన్ను ఓడించేందుకు విమానాల్లో కుట్ర ...**

**- ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు**

మెదక్ ఎంపీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తనను ఓడించేందుకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే హరీశ్ రావు విమానంలో కుట్ర పన్నారని, ఎవరెన్ని కుట్రలు చేసిన తన గెలుపును అడ్డుకోలేరని ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు అన్నారు. మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ ఇలా జిల్లాలో చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణ సమయంలో మోసం చేసిన చరిత్ర బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి దని

మిగతా 4లో...

# రిజర్వేషన్ల రద్దుకు ప్రధాని మోదీ కుట్ర

**గాంధీభవన్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్ రెడ్డి**






**హైదరాబాద్,(క్విక్ టుడే ) :** రిజర్వేషన్లు రద్దుకు ప్రధాని మోదీ కుట్ర చేస్తున్నారని పిసిసి చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. అందుకే 400 సీట్ల రాగం అందుకున్నారని అన్నారు. పదేండ్ల బీజేపీ పాలనపై గాంధీభవన్‌లో ప్రజాచార్జ్ షీట్‌ను రేవంత్ రెడ్డి విడుదల చేశారు. బీజేపీ నయవంచన పేరుతో ప్రజా ఛార్జ్‌షీట్‌ని కాంగ్రెస్ ఆవిష్కరించింది. పదేళ్ల మోసం- వందేళ్ల విధ్వంసం అంటూ బీజేపీ కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి.. ఈ ఎన్నికలు రెఫరెండం.. అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి

మిగతా 4లో...

# అమరవీల స్థూపం వద్దకు రా..

- రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా?
- రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం
- నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా!
- సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్



వివరాలు 5లో

# కేరళ సీఎం బీజేపీతో రాజీపడ్డారు

**మోడీ ప్రభుత్వం విజయన్‌పై చర్యలేవి? - ప్రియాంక గాంధీ తీవ్ర విమర్శలు**



**వాయనాడ్,(క్విక్ టుడే ) :** 2024 లోక్‌సభ ఎన్నికల రెండవ దశ ప్రచార సందడి తగ్గింది. ఏప్రిల్ 26న కేరళలోని వాయ నాడ్‌తో సహా 88 స్థానాలకు ఓటింగ్ జరగనుంది. ఇండియా కూటమిలో స్నేహబంధం మరోసారి సడలినట్లు కనిపిస్తోంది. రాహుల్ గాంధీ తర్వాత ప్రియాంక గాంధీ కూడా కేరళ సీఎం పినరయి విజయన్ పై మండిపడ్డారు. సీపీఐ-ఎంకు మద్దతు ఇస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యే రాహుల్‌గాంధీకి డీఎన్‌ఏ పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై ప్రియాంక స్పందిస్తూ.. జైలుకు వెళ్లకుండా ఉండేందుకు కేరళ సీఎం బీజేపీతో ఒప్పందం చేసుకున్నారని పేర్కొన్నారు.

మిగతా 4లో...

# పదేళ్ల బిజెపి పాలనలో భ్రష్టుపట్టిన దేశం

**సూర్యాపేట సభలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్**



**సూర్యాపేట (క్విక్ టుడే ) :**

పదేండ్ల బీజేపీ పాలనలో ఏ వర్గానికి అయినా న్యాయం జరిగిందా అంటే లేదనే చెప్పాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. బీజేపీ పాలిత ప్రాంతాల్లో ఎక్కడ చూసినా మహిళలపై దౌర్జన్యాలు జరుగు తున్నాయని ఆరోపించారు. దళిత, పేద మహిళలపై దాడులే జరుగుతున్నాయని అన్నారు. దేశ చరిత్రలో ఏనాడు కూడా పడిపోని విధంగా రూపాయి విలువ రూ. 83కి పడిపోయి ందని తెలిపారు. అంతర్జాతీయ ంగా ఇదీ భారతదేశ గౌరవం.. ఇది బీజేపీ పరిపాలన ఫలితమని అన్నారు.సూర్యాపేట రోడ్ షోలో కేసీఆర్ మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా, సబ్ కా

మిగతా 4లో...

కాంగ్రెస్ వారసత్వపన్ను

# తీసుకురావాలని చూస్తోంది

- నాడు రాజీవ్ గాంధీ వారసత్వ పన్నును రద్దుచేశారు
- మతప్రాతిపదికన విభజనతో దేశాన్ని విచ్ఛిన్నం చేసింది
- "వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటు విమర్శలు



**మొరెనా,(క్విక్ టుడే ) :** కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్రమోడీ, బీజేపీ నాయకులు విమర్శల తీవ్రత పెంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీ చేసిన " సంపద పునర్విభజన", శామ్ పిట్రోడా చేసిన "వారతస్వ పన్ను" వ్యాఖ్యలపై ప్రధాని ఘాటుగా స్పందిస్తున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల ర్యాలీల్లో ఈ ప్రస్తావననే ముందుకు తీసుకువస్తున్నారు. తాజాగా మరోసారి వారసత్వ పన్నుపై ప్రధాని నరేంద్రమోడీ మధ్యప్రదేశ్ మొరెనాలోని ఎన్నికల ర్యాలీలో ప్రస్తావిస్తూ, కాంగ్రెస్‌పై సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 1984లో మరణించిన తర్వాత అధికారంలోకి వచ్చిన రాజీవ్ గాంధీ, మరణానంతరం ఆమె సందప ప్రభుత్వానికి వెళ్లకుండా కాపాడేందుకు వారసత్వ పన్నును రద్దు చేశారని, ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ ఆ పన్నుని తీసుకురావాలని భావిస్తోందని ప్రధాని మోడీ ఆరోపించారు. కాంగ్రెస్ మతప్రాతిపదికన విభజనకు అంగీకరించి దేశాన్ని విచ్ఛిన్నం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వానికి తమ డబ్బు వెళ్లకుండా రాజీవ్ గాంధీ వారసత్వ పన్నుని రద్దు చేశారని అన్నారు.కాంగ్రెస్ ఓవర్సీస్ చైర్మన్

మిగతా 4లో...

ఎన్నికల వేళా..

# భానుడి భగభగలు



**న్యూఢిల్లీ,(క్విక్ టుడే ) :** దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో సెకండ్ విడత ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఇందుకోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇదిలా ఉంటే కేంద్ర వాతావరణ శాఖ బాంబ్ పేల్చింది. పోలింగ్ జరగబోయే రాష్ట్రాల్లో భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆయా రాష్ట్రాలకు సంబంధించి గురువారుం నమోదైన ఉష్ణోగ్రతల లిస్టును ఐఎండీ విడుదల చేసింది. ఒడిశాలోని ఝుర్సుగూడ అత్యధిక ఉష్ణోగ్రత నమోదైంది. గురువారం 43.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు పేర్కొంది. ఇక కోల్‌కతాలోనూ భారీగానే ఉష్ణోగ్రత నమోదైంది. ఇక దక్షిణ పశ్చిమ బెంగాల్‌లో రెడ్

మిగతా 4లో...

కాళేశ్వరంపై అధికారులతో

# జస్టిస్ చంద్రఘోష్ సమీక్ష

**హైదరాబాద్,(క్విక్ టుడే ) :** కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇరిగేషన్ అధికారులతో జ్యూడిషియల్ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ చంద్రఘోష్ సమావేశం అయ్యారు. కాళేశ్వరం ప్రాజెక్టు భద్రత, పిల్లర్ల కుంగుబాటుపై

మిగతా 4లో...

# పైసలిస్తేనే.. ఓటు..?

## మాయమాటలకు ఓట్లురాలే కాలం పోయింది! డబ్బుదే పై చేయి.. సాధారణ ప్రజల మనోగతం!





**పినపాక, ఏప్రిల్ 25, క్విక్ టు డే న్యూస్ :** పైసలిస్తేనే ఓటు.. అటు తర్వాత నువ్వెవరో నేనెవరో ఓటేసినంక నన్ను గ్యాపకం పెట్టుకుంటవా ని దగ్గరికి, నీ ఇంటి ముంగలకు నన్ను రానిత్తరా ఉత్తగ ఎందుకేయాలే ఓటు. ఏమైనపున్నానికి వొచ్చిందా లచ్చలు కోట్లు సంపాదిస్తావ్ నాకేమైన ఇస్తావా మా సావేదో మేము చస్తం.. మాయమాటలకు ఓట్లు రాలే కాలం పోయింది.. నోటు కే.. మన ఓటు.. నోటు కే మన ఓటు. అని నినాదాలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. పార్టీలే ప్రజలకు అలవాటు చేశాయి. తిలా పాపం తలా పిరికెడు అన్న చందంగా తయారైంది వ్యవస్థ. నా చిన్నతనంలో ఎక్కడో చోట ఓటర్లకు డబ్బులు పంచినా మెజారిటీ ఓటర్లు మాత్రం స్వచ్ఛందంగా ఓట్లు వేసేవారు, ఆ రోజుల్లో ఎక్కడ కూడా డబ్బులు పంచడం , మందు సీసాలు ఇవ్వడం వంటి దృశ్యాలు అంతగా కనిపించేవి కావు. ఇలాంటి సాహసాలకు పాల్పడటానికే పలు పార్టీల నాయలకు గాని, కార్యకర్తలు గానీ భయపడేవారు. అయితే ఎక్కడో చోట ఇలాంటి చర్యలకు కొందరు పాల్పడినట్లు తెలిస్తే స్థానికులు చర్చించుకునే వారు...ఇపుడు కాలం మారింది. ప్రస్తుతం ఎన్నికల్లో డబ్బులు పంచితేనే ఓట్లు రాలె పరిస్థితి నెలకొంది. ఫలానా అభ్యర్థి కి ఓటు వేయమని ఎవరైనా అడిగితే అయితే నాకేంటీ..? అని ఎదురు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు పార్టీలు, వ్యక్తులను చూడ్డం లేదు డబ్బును మాత్రమే చూస్తున్నారు. చేతిలో డబ్బులు పెడితేనే బూత్ లో ఓటు పడుతుంది. లేదంటే బూత్ వైపు కూడా కన్నెత్తి చూడని పరిస్థితి ఏర్పడింది. మేం గెలిస్తే ఇది చేస్తాం అది చేస్తామని వంద మాటలు చెప్పినా ఎన్ని మేనిఫెస్టోలు విడుదల చేసినా ప్రజలు వాటిని మలిచి చెత్త బుట్టలో వేస్తున్నారు. గోడలకు స్టిక్కర్లు అతికించినా రోడ్డు వెడల్పు బ్యానర్లు కట్టినా ప్రజలు దేనిని లెక్కచేయడం లేదు ఒక్క డబ్బును తప్ప. ఎన్నికల ప్రచారంలో ప్రజలు గుంపులు గుంపుగా తరలివెళ్తున్నారు. స్వచ్ఛందంగా అనుకుంటే పప్పులో కాలేసినట్టే. అభ్యర్థులే కొందరు చోటమోట లీడర్లకు ఇంత ఇస్తామని చెప్పించి ఉసిగొల్పి ప్రచారంలో ప్రజలు పాల్గొనేలా చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి.

నామినేషన్ దాఖలు చేసింది మొదలు ఆసాంతం ఎన్నికలు అయిపోయే వరకూ అభ్యర్థులు నోట్ల మూటలు విప్పాల్సిందే. కాదు కూడదనుకుంటే అంతే సంగతులు.... మొత్తంగా నోట్లు పంపిణీ చేయందే ఓట్లు రాలవు అన్న పరిస్థితి నెలకొందిప్పుడు. నోటుకు ఓటు అన్నదే ప్రధాన అంశంగా మారింది. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్నికల్లో ఏ పార్టీ గెలుపొందినా డబ్బుదే పై చేయి అనడంలో సందేహం లేదు. దేశ భవిష్యత్తును మార్చే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఏ పార్టీ గెలిచినా సామాన్య మధ్య తరగతి ప్రజల పరిస్థితి ఎక్కడేసిన గొంగళి అక్కడే.. ఏం జరుగుతుందో చూద్దాం.

## ఖమ్మంలో ఎంపీ రేణుకా చౌదరి ని కలిసిన గురజాల గోపి



**పినపాక, ఏప్రిల్ 25, క్విక్ టు డే న్యూస్ :**

ఖమ్మం మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్తగా రాజ్యసభ సభ్యురాలుగా పదవి అలంకరించిన సందర్భంగా ఖమ్మం విచ్చేసిన ఆమెను మణుగూరు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, ప్రస్తుత నియోజకవర్గ మహబూబాబాద్ పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్ గురజాల గోపి గురువారం రేణుక చౌదరి క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా తెలుసుకొని ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎలక్షన్స్ సమీపిస్తున్న వేళ మణుగూరు లో ఒక రోజు పర్యటన చేయాలని, అలాగే పినపాక నియోజకవర్గంలో వర్గ రాజకీయాల గురించి చర్చించాలని త్వరగా, రేణుక చౌదరి స్పందిస్తూ త్వరలో వర్గ రాజకీయాలకు చెక్కు పెడతానని తెలిపారు.అలాగే నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కృషి చేయాలని రేణుక చౌదరి కోరినట్లు గురుజాల గోపి తెలిపారు.

## కేంద్ర ఎన్నికల సంఘం పరిశీలనకు స్వాగతం

### నల్లగొండ జిల్లా ఎస్పీ చందన దీప్తి





**నలగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 25. (క్విక్ టుడే ) :** లోక సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నియమించిన సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్రావు సూర్యవంశీ, పోలీసు పరిశీలకులు అమోఘ్ జీవన్ గాంకర్ ను జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన ,జిల్లా ఎస్పి చందనా దీప్తి జిల్లా కలెక్టర్ చాంబర్లో పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్లమెంట్ ఎన్నికలు శాంతి యుతంగా ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు వినియోగించుటకు, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తీసుకుంటున్న భద్రతా చర్యలు, ఓట్లర్లను ప్రలోభ పెట్టే డబ్బు మద్యం,నగదు కట్టడి తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డిఎస్పీ రమేష్, నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర రాజు,దేవరకొండ డిఎస్పీ గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ విద్యార్థులతో నీలగిరి ప్రభంజనం







**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25. (క్విక్ టుడే ) :** ఇంటర్ ఫలితాలలో అతి సాధారణ గ్రామీణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించి నీలగిరి కళాశాలను విద్యార్థులు అగ్రభాగాన నిలిపినట్లు కళాశాల ప్రిన్సి పాల్ మారం నాగేందర్ రెడ్డి తెలిపారు. ఇంటర్ 2023-24 విద్య సంఎవ ఫలితాలలో నీలగిరి జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ పతాకం ఎగురవేశారని. ద్వీతీయ సం? ఫలితాలలో మా విద్యార్థులు 5. మానప ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను 981 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకును, 2. మమత బైపిసి విభాగంలో 1000, మార్కులకు గాను 964 మార్కులతో జిల్లా స్థాయిలో 36 మంది 900 మార్కులకు పైగా సాధించారని తెలిపారు.ఇంటెర్ మొదటి సంఎవ ఫలితాలలో మా విధ్యార్థులు. ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు 463 మార్కులు ఎన్. దేవిశ్రీ బైపిసి విభాగంలో 440 మార్కులకు 430 మారుల తో పాటు జిల్లా స్థాయి ర్యాంకులతో పాంటుగా 23 మంది విధ్యార్థు 400 మార్కులకు పైగా సాధించి రు.ఉత్తమ ఫలితాలు సాధించిన విధ్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కళాశాల. అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు.

## ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 25. (క్విక్ టుడే ) :** చిట్యాల మండల కేంద్రంలోని %వీ=వా% ఆఫీస్ ఆవరణంలో ఆసరా స్వచ్ఛంధ సేవా సంస్థ అద్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్యర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను రైస్ మిల్లర్స్ అద్యక్షుడు తేరటుపల్లి హనుమంతు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా తేరటుపల్లి హనుమంతు మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా ప్రజలు దాహార్తిని తీర్చేందుకు ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడము అభినందినీయమని.ఎండలు ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలి. మండుటెండలో వచ్చే పాదాచారులకు చలివేంద్ర ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఆనంతరం ఈ యొక్క చలివేంద్రంను ఏర్పాటు చేసిన సంస్థ అద్యక్షుడు మేడి హరికృష్ణ ను అభినందించారు.ఈ యొక్క కార్యక్రమంలో బొబ్బని లవకుమార్,గడగోజు ఏల్లాచారి,నందిపాటి హరిష్,నర్ర ఉపేందర్ రెడ్డి,ఎదుళ్ళ నర్సిరెడ్డి,అంజన పల్లి శివసాయి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE
JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE
INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# శివసేన సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా ఆంధ్రపు సుధ్శర్షన్ నామినేసన్




**సికేంద్రాబాద్:** గురువారం సికేంద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండవ సారీ శివసేన అభ్యర్తి ఆంధ్రపు సుదర్శన్ గంగపుత్ర గా నామినేషన్ వేయడం జరిగింది. నా యొక్క మిత్రులకు, కుటుంబ సభ్యులకు అందరికి పేరు పేరు నా హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఒక్కసారి ఎంపీగా గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన వేడుకున్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే నిరంతరం పాటుపడుతున్నానని తెలిపారు. ఎం ల్ ఏ గా అభ్యర్థిగా ఆరు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేయడం జరిగింది. ప్రజలు నేను చేసినటువంటి పోరాటాలను రాబోయే రోజుల్లో ప్రజా సమస్యల మీద పోరాటం ఇంకా ఉధృతం చేస్తానని తెలిపారు.

# మల్కాజిగిరి పార్లమెంట్ స్వతంత్ర ఎంపీ అభ్యర్థిగా కొడిగంటి విద్యాసాగర్ నామినేషన్



**మేడ్చల్, క్విక్ టుడే :** మల్కాజ్ గిరి పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా కొడిగంటి విద్యాసాగర్ ఎంపీ అభ్యర్థిగా గురువారం నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్థానిక ఈ యువకులతో కలిసి రాబోయే ఎంపీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న తనకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. తనను ఎంపీగా గెలిపిస్తే ప్రశ్నించే గొంతుక అవుతాను అన్నారు. నన్ను గెలిపిస్తే ఢిల్లీ పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతు అవుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది ఎం కాళిదాసు, దర్బాస్తువార్ సంజయ్, ప్రభాకర్, శంకర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు వేసవి సెలవులు ఇవ్వాలని వినతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 25.(క్విక్ టుడే ) :** తెలంగాణ గవర్నమెంట్ కళాశాలల గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర సంఘం సూచన మేరకు గురువారం టీ జి సి జి టి ఏ నల్లగొండ జిల్లా యూనిట్ బాధ్యులు మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ అల్వాల రవి ని కలిసి, యూజీసీ నిబంధనల ప్రకారం వేసవి సెలవులు ఆరు వారాలకు తగ్గకుండా ఇవ్వాలని, అంతే కాకుండా, ప్రస్తుత వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు, అధ్యాపకుల కోరిక మేరకు విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలకు మే 10 నుండి జూన్ 23 వరకు వేసవి సెలవులను ప్రకటించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టి జి సి జి టి ఏ నల్లగొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ మునీర్, ఉపాధ్యక్షులు టి. భాస్కర్ రెడ్డి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఈ. యాదగిరి రెడ్డి, సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు ఎన్నిక పరిశీలకుల నియామకం



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 25. (క్విక్ టుడే ) :**
పార్లమెంటు ఎన్నికలలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం జిల్లాకు ఎన్నికల పరిశీలకులను నియమించింది. గురువారం నల్గొండ జిల్లాకు లోకసభ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా నియమితులైన (2010) ఐఏఎస్ బ్యాచ్ అధికారి మనోజ్ కుమార్ మానిక్ రావు సూర్య వంశీ జిల్లాకు వచ్చారు. వీరు లోక సభ ఎన్నికలు పూర్తయ్యే వరకు జిల్లాలోనే ఉండి లోకసభ ఎన్నికల నిర్వహణను పరిశీలిస్తారు. జిల్లా పరిషత్ ఎదురుగా ఉన్న ఆర్ అండ్ బి అతిథి గృహంలో బస చేస్తారు. 9867383846 సెల్ ఫోన్ నెంబర్లో అందుబాటులో ఉంటారు. జిల్లాకు పోలీసు పరిశీలకులుగా (2011 )ఐపిఎస్ బ్యాచ్ అధికారి ఆమోఘ్ జీవన్ గాంకర్ నియమితులు కాగా, వీరు సైతం జిల్లాకు చేరుకున్నారు. వీరు పోలీస్ అతిథి గృహంలో ఫోన్ నెంబర్ 9922924971 లో అందుబాటులో ఉంటారు.కాగా ఇదివరకే జిల్లాకు వ్యయపరిశీలకులుగా కళ్యాణ్ కుమార్ దాస్ ( 2012) బ్యాచ్ ఐ ఆర్ ఎస్ అధికారి జిల్లాకు వచ్చారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ కు ఐద్వా సంపూర్ణ మద్దతు

### పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 25. (క్విక్ టుడే) :** భువనగిరి పార్లమెంటు అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ కు అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం మద్దతు తెలియజేసినట్టు ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి తెలిపారు. గురువారం చిట్యాల మండల కేంద్రంలో ఐద్వా మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడుతూ కమ్యూనిస్టులు పేదల పక్షాన ఎర్రజెండా నాయకత్వాన అనేక ఉద్యమాలు నిర్వహించారని పోరాట ఫలితంగానే తెలంగాణలో భూముల పంపకం జరిగిందని వెట్టిచాకిరి విముక్తి అయిందని మహిళలకు రక్షణ కల్పించబడిందని అన్నారు. అలాంటి వారసత్వం కలిగిన సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించినట్లయితే నిరంతరం ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తాడని పార్లమెంటులో మహిళలకు అనుకూలమైన చట్టాల రూపకల్పనకు కృషి చేస్తారని అన్నారు. మహిళలపై మోడీ ప్రభుత్వ హాయం లో నిరంతరం దాడులు జరుగుతున్నాయని అత్యాచారాలు హత్యలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో మోడీ ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని అన్నారు. సిపిఎం అభ్యర్థికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, జిల్లా కమిటీ సభ్యురాలు కృష్ణవేణి ,అండాలు, ధనమ్మ, వీరమల్ల కేదార్ ,అమ్మ బండారు విజయలక్ష్మి, జానకమ్మ, నాగమణి, వరలక్ష్మి, ఎన్ చంద్రకళ, హేమలత, ఎల్లమ్మ ,అలివేలు, మంజుల, తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల పక్షాన పోరాడే జాహంగీర్ నే గెలిపించండి

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 25. (క్విక్ టుడే) :** కమ్యూనిస్టుల పోరాట ఫలితమే ఉపాధి హామీ చట్టం వచ్చిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. గురువారం మర్రి గూడెం మండలంలోని నిమ్మలగుట్ట దగ్గర ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లను అడగడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా పేద ప్రజల కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించిన జహంగీర్ ను గెలిపించండి అని ఆయన కోరారు. కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాధి కూలీల పొట్టలు కొడుతూ నిధులకు కోత పెట్టిందని అన్నారు. మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసేయాలని ఆలోచన వెనక్కి తీసుకొని పని దినాలు కూడా 200 రోజులు పెంచి గిట్టుబాటు కూలిరేట్లను కట్టించి. ఎండ తీవ్రతలకు తట్టుకునే టెంట్లను మంచినీళ్లు తదితర మౌలిక వసతులు కల్పించి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలన్నారు. మీ అమూల్యమైన ఓటు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై వేసి కమ్యూనిస్టులను చట్ట సభలకు పంపిస్తే ఇలాంటి అనేక చట్టాలను తీసుకురావడానికి దోహదపడుతూ పేద ప్రజల పక్షాన నిలబడే జహంగీర్ ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి, మర్రి గూడెం మండలాల కార్యదర్శి లు నాంపల్లి చంద్రమౌళి, ఏర్పుల యాదయ్య, నాయకులు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటీ శంకర్, రాములు, యాదమ్మ, మారమ్మ, ప్రమీల ,సుధాకర్, నరసమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ వేదాంత ప్రభంజనం

### విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసరావు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 25( క్విక్ టుడే ) :** తెలంగాణ ఇంటర్ బోర్డ్ ప్రకటించిన ఫలితాలలో నల్లగొండ శ్రీ వేదాంత జూనియర్ కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉమ్మడి నల్లగొండ జిల్లాకి వన్నె తెచ్చారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి విభాగంలో 1000 మార్కులకు వేంపల్ల శ్రావ్య 992,మార్కులు సాధించారు. బై.పి.సి విభాగంలో 1000 మార్కులకు గుండెబోయిన మానస 975 మార్కులు సాధించింది. ప్రథమ సంవత్సరం ఎం.పి.సి విభాగంలో 470 మార్కులకు దాసరి శ్రీ సిరి 459, అంకిత 458, ఎన్, శిరీష 455,సాధించారు.బైపిసీ విభాగంలో440 మార్కులకు జి. లక్ష్మి ప్రసన్న 425, జి రేణుక 405 మార్కులు సాధించారు. ఈ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తోడ్పడిన అధ్యాపకులకు కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాస్ రావు గురువారం అభినందించారు.

# వేసవిలో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 25. (క్విక్ టుడే) :** ఈ వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు రికార్డు అవుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన కోరారు. వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై జిల్లా ప్రజలలో అవగాహన కల్పించేందుకుగాను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు స్వయంగా రచించి, రూపొందించి, గానం చేసిన ఆడియో పాటల సిడిని ఆమె గురువారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఆవిష్కరించారు. ఆడియో సిడి ఆవిష్కరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, వేడి గాలులు సైతం వీస్తున్నాయని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. నీరసంగా అనిపించడం, ఒళ్లంతా వేడి కావడం, తలనొప్పి, వాంతులు, విరేచనాల వంటి లక్షణాలు కనబడితే తక్షణమే చక్కర, ఉప్పు ద్రావణాన్ని తాగాలని, ఆ వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి డాక్టర్ కు చూయించుకోవాలని తెలిపారు.




జిల్లా కేంద్రం మొదలుకొని గ్రామస్థాయి వరకు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్లలో ఓ ఆర్ ఎస్ పాకెట్లను సిద్ధంగా ఉంచడం జరిగిందని, ఏఎన్ఎం, ఆశాల వద్ద సైతం ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఉన్నాయని ,జిల్లాలో 5 లక్షల ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను సిద్ధంగా ఉన్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతేకాక వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమాచారాన్ని సైతం సిద్ధంగా ఉంచామని తెలిపారు. మే 13న లోక సభ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న దృష్ట్యా ఓటర్లు వడదెబ్బకు గురికాకుండా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద తాగునీటితో పాటు,ఓ ఆర్ఎస్ పాకెట్లను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, నీడ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజలు ముందు జాగ్రత్త గా వడదెబ్బ నుండి కాపాడుకునేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కొండలరావు తానే స్వయంగా రచించి, గానం చేసి ప్రజలలో చైతన్యం నింపడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండలరావు, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు ,వెంకటేశ్వర్లు, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ ఫీల్ పబ్లిసిటీ ఆఫీసర్ కోటేశ్వరరావు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఘన శ్యామ్, వైస్ ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

# గాదిరి కిషోర్ కు గుత్తా సుఖేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి లేదు

### నల్లగొండ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 25. (క్విక్ టుడే) :**

రాజకీయాల్లో సుదీర్ఘ రాజకీయ అనుభవం పరిజ్ఞానం కలిగించే స్థాయి,వయస్సు, పరిజ్ఞానం లేని చిల్లర వ్యక్తి గాదరి కిశోర్ అని నల్లగొండ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు విమర్శించారు. నల్గొండలోని క్యాంపు కార్యాలయంలో గుత్తా సుఖేందర్ రెడ్డి ముఖ్య అనుచరులు మీడియా సమావేశం నిర్వహించారు . తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పైన సంచలన ఆరోపణలు చేశారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ పైన మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “ 40 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ అనుభవం, పరిజ్ఞానం కలిగిన గుత్తా సుఖేందర్ రెడ్డి ని విమర్శించే స్థాయి గాని, వయస్సు గాని లేని చిల్లర వ్యక్తి గాదరి కిషోర్ అని అన్నారు. ఒక ఉపాధ్యాయుని కొడుకై ఉండి కనీసం వయసులో తన తండ్రి కన్నా పెద్దవాడిని గౌరవించే కనీస సంస్కారం లేని నీచుడు కిశోర్ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటిలో వేలాది మంది చేసిన ఉద్యమాలను ఆయనే చేసినట్లు తన ఖాతాలో వేసుకొని, తన వెంట నడిచిన స్నేహితులను సైతం నిలువునా ముంచింది ఎవరికి తెలియదా ?ఉద్యమ కారుడినని, ఆ కోటాలో %మీూా% టికెట్ తెచ్చుకొని, %మీూా%గా గెలిచి నీ తుంగతుర్తి ప్రాంతానికి నువ్వు చేసింది ఏమి లేదు. ప్రజలకు ని చరిత్ర అంత తెలుసు కాబట్టే మొన్నటి ఎన్నికల్లో ఘోరంగా ఓడించి , తరిమికొట్టారన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో, తిరుమలగిరి మండలం దళిత బంధు పథకంలో తన బినామీలకు మరియు అనుచరులకు ఇప్పించి కోట్ల అవినీతికి పాల్పడిన విషయం వాస్తవము కాదా. తుంగతుర్తి నియోజకవర్గంలో కోకొల్లలుగా మాట్లాడుకుంటున్నారని , దళిత బిడ్డ అని చెప్పుకునే నీవు నీ సామాజిక వర్గంలో ఉన్నవారిని కూడా ఎదగనీయకుండా వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అక్రమ కేసులని బనాయిస్తూ వ్యవహరించిన వ్యక్తి కిశోర్ అన్నారు. దొంగ నోట్ల కేసులు, ఇసుకదందాలు, భూ కబ్జాలు, బ్లాక్ మెయిల్ చేసి అడ్డగోలుగా సంపాదించిన పెద్ద లుచ్చ అని తిట్టారు .నీస్థాయి మరిచి చిన్నా, పెద్దా తేడా లేకుండా మాట్లాడితే ప్రజలు తరిమి కొడతారు జాగ్రత్తనని ,రాష్ట్ర వ్యాప్తంగా రైస్ మిల్లుల యజమానులను బెదిరించి , పిడియస్ బియ్యం అమ్ముకుని కోట్లకు కోట్లు సంపాదించడని. మరోసారి గుత్తా సుఖేందర్ లాంటి వ్యక్తి మీద ఒక్కమాట మాట్లాడిన నాలుక కోసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. గాదరి కిశోర్ అవినీతి చిట్టా, చేసిన దందాలు వివరాలు, బాగోతం మొత్తం బయటపెడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు,కనగల్ జడ్పిటీసీ చిట్ల వెంకటేశం ,బి ఆర్ యస్ సీనియర్ నేతలు , ఐతగోని స్వామి గౌడ్ ,వెంకటేశ్వర్ రావ్, గోపాల్ రెడ్డి, యామ దయాకర్, హరికృష్ణ,మునాసు వెంకన్న మాజీ జడ్పీటీసీ సజీవ, చిల్కరాజు శ్రీనివాస్, బకారం వెంకన్న, %ూూజూ% చైర్మన్ దోటి శ్రీనివాస్, చెన్నగోని యాదగిరి, మైనారిటీ %దీ=ూ% లీడర్స్ అనీష్ ముక్తాదర్, హన్ను తదితరులు పాల్గొన్నారు.

# జనతా పార్టీ లాంటి ఊపేదీ ?



తొలిదశ పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. రెండోదశకు శుక్రవారం పోలింగ్ జరుగనుంది. మరో ఐదు దశల్లో పార్లమెంట్ ఎన్నికలు ముగిసిపోనున్నాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. అయితే ఇప్పటికీ ప్రచారంలో బిజెపియే ముందున్నది. తరవాత కాంగ్రెస్ కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ఇండియా కూటమి ఎక్కడా బలంగా ప్రచారం చేసినట్లుగా కనిపించడం లేదు. జనతా పార్టీ హయాంలో వచ్చిన ఊపు రావడం లేదు. ఐక్యతో బలం కనిపించడం లేదు. ఈ క్రమంలో రానున్న ఐదు దశల్లో అయినా ఉమ్మడిగా ప్రచారం చేస్తేనే ప్రజల్లో కొంత మార్పు కానరావచ్చు. అలాగే సమస్యలపై ప్రజలకు జాతీయ స్థాయిలో స్పష్టమైన హామీ కూడా దక్కగలగాలి. అప్పుడే విపక్ష కూటమిని ప్రజలు నమ్ముతారు. జాతీయ రాజకీయాల్లో మార్పుతీసుకుని వచ్చి..మోడీకి వ్యతిరేకంగా గంట కట్టాలని ప్రయత్నాలు ప్రారంభించిన నితీశ్ కుమార్ మళ్లీ మోడీ గూటికే చేరారు. ఇండియా కూటమిని స్థాపించినా పెద్దగా ప్రభావం చూపలేకపోతోంది. తాజాగా అఖిలేశ్ యాదవ్, తేజస్వీ యాదవ్ కలసికట్టుగా బయలుదేరారు. అయితే అంతా ఇండియా కూటమికి తలూపి ఒకే అన్నారు. ఇండియా కూటమి ఏర్పాటయ్యింది. ఎక్కడా కూటమి తరఫున ప్రచారం ఉమ్మడిగా నిర్వహించడం లేదు. కేవలం ఎవరికి వారు వారి పార్టీ గురించి మాత్రమే ప్రచారంలో చేసుకోవడంతో ప్రజల్లో కూడ అయోమయం కనిపిస్తోంది. కాంగ్రెస్ వేరు..మిగతా పార్టీలు వేరన్న అభిప్రాయం ఉంది. ఇప్పటికే తొలిదశ పోలింగ్ ముగిసింది. రెండోదశ పోలింగ్ శుక్రవారం జరగబోతున్నది. ఈ క్రమంలో కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఉమ్మడిగా ప్రచారం నిర్వహించిన దాఖలాలు లేవు. గట్టిగా పోరాడలేక చతికిల పడుతున్నారు. ఈ క్రమంలోమోడీ విసురుతున్న సవాళ్లకు ధీటుగా జవాబు చెప్పడంతో పాటు దేశం ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది వారివద్ద ఖచ్చితంగా సమాధానం లేకుండా పోయింది. అధికారంలోకి వస్తే ఇప్పుడు సమస్యలను ఎలా అధిగమిస్తారో ప్రజలకు సరిగ్గా వివరణ ఇవ్వలేక పోతున్నారు. అంతెందుకు వయనాడ్‌లో రాహుల్‌పై సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి అన్నీరాజా పోటీ చేయడం ద్వారా ఎలాంటి సంకేతాలు పంపుతున్నామని గుర్తించడం లేదు. మోడీని ఢీకొనేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ఇది పెద్ద విఘాతంగానే చూడాలి. కలసి నడుద్దామని ఒక్కరూ పట్టుదలగా ఉన్నట్లుగా కనబడడం లేదు. మోడీని పడగొట్టడమెలా..అంటూ తొడగొడుతన్న పార్టీల్లో జాతీయ ఐక్యత కానరావడం లేదు. జాతీయ విధానాలు ప్రకటించడం లేదు. పదేళ్ల పాటు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ కూడా తమ జాతీయ విధానం ఏమిటో ప్రకటించడం లేదు. వారు కులగణనపైనే తమ ప్రధాన దృష్టి సారించారు. మరోవైపు రాహుల్ తమ ప్రధాని అభ్యర్థి అని కాంగ్రెస్ ప్రచారం చేసుకుంటోంది. ఇది కూడా మిగతా పార్టీలకు కొంత ఇబ్బందిగా ఉండొచ్చు. మోడీని గద్దె దించాలంటే రాజకీయా పార్టీల్లో ఐక్యత అవసరం అని గుర్తించడం లేదు. ప్రాంతీయ పార్టీల నేతలు ఎవరి స్వార్థం వారు చూసుకుంటున్నారు. కలసి నడవాల్సిన సమయంలో నితీశ్ కాడిపడేసి వెళ్లిపోయాడు. కాంగ్రెస్ బలహీన పడడంతో ఆ బాధ్యతను విపక్ష ప్రాంతీయ పార్టీలు చేపట్టాల్సి ఉంది. కానీ చేపట్టడం లేదు. సమస్య ఎక్కడ వచ్చిందంటే..ఎవరు ముందుకు వచ్చినా ముందుగా ప్రధాని ఎవరన్న చర్చ తెరపైకి తెస్తున్నారు. దీంతో విపక్షాల్లో ఐక్యత కానరావడం లేదు. దీనికి కారణం కూడా లేక పోలేదు. కేవలం ప్రధాని పదవిని ఆశిస్తున్న వారంతా జట్టు కట్టడంలో వెనకబడి పోతున్నారు. ప్రజలపై దొంగప్రేమ నటిస్తున్న వారికి కలసికట్టుగా పోరాటం చేయాలన్న సంకల్పం ఉండడం లేదు. ఎన్నికల దశలో కూడా మోడీకి గట్టి పోటీ ఇవ్వడం లేదన్న వాదనలు ఉన్నాయి. అందుకే గట్టిగా, ధృడచిత్తంతో కలసికట్టుగా బయలు దేరడం లేదు. అన్ని పార్టీల నేతలకు సొంత ఎజెండాలు ఉన్నాయి. దీంతో ఎవరికి వారు బిగుసుకుని కూర్చుంటున్నారు. మోడీకి కూడా ఇదే కలసివస్తోంది. దీనిని రాజకీయ పార్టీల నేతలు ముందుగా గమనించాలి. మోడీని పడగొట్టాలను కుంటున్న పార్టీల వారు..ఆయా రాష్ట్రాల్లో తాము ప్రజలకు ఏం చేస్తున్నామో ఆలోచించాలి. ఏ మేరకు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామో అన్న ఆత్మవిమర్శ చేసుకోవాలి. నగదు బదిలీ కార్యక్రమాలు తప్ప అభివృద్ధి కార్యాక్రమాలపై ఆయాపార్టీలకు చిత్తశుద్ధి లేదు. దేశాన్ని ఎలా ముందుకు నడిపించాలన్న ధ్యాస లేదు. ఎంతసేపు కేంద్రం ఏం పెట్టిందన్న ధోరణిలో పాలనచేస్తూ విమర్శలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి కావాల్సిన ప్రత్యమ్నాయా మార్గాలను చూపలేకపోతున్నారు. పార్టీల్లో దూకకుడు వ్యవహారం తీసుకుని వచ్చి మోడీని దింపుదామన్న నమ్మకం కలిగిస్తున్నా..ఆచరణ సాధ్యం కావడం లేదు. ఈ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ గెలవ కూడదని అన్ని పార్టీలకు కూడా బలంగానే ఉంది. కేంద్రంలో ఆ పార్టీ మళ్లీ అధికారంలోకి రాకూడదని అంతా పట్టుబడుతున్నారు. కేంద్రంలో ఆ పార్టీని ఓడించేందుకు రాష్ట్ర స్థాయిలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలు పరస్పరం రాజీ పడాల్సిన అవసరం ఉంటుంది. రాష్ట్రాల్లో తమ అధికారం పదిలంగా ఉండాన్న ధ్యాస తప్ప ప్రాంతీయ పార్టీలకు మరోటి కానరావడం లేదు. ప్రస్తుతం ఎన్నికలు జరుగుతున్న వేళ వివిధ అంశాలపై చర్చ జరిగేలా చేయాలి. అవే అంశాలనుప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి. మరో ఐదు దఫలాల ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రజల్లో వివిధ అంశాలపై ఏకాభిప్రాయం తీసుకుని రావాలి. జనతా ప్రయోగం లాంటి కదలిక తీసుకుని రావాలి. అప్పుడే ప్రజల్లో ఓ ప్రత్యమ్నాయం ఉందన్న స్ఫురణ కలుగుతుంది. కాంగ్రెస్‌తోనో, మరో పార్టీతో రాజకీయ విభేదాల కారణంగా జాతీయ స్థాయిలో అన్ని పార్టీలు బీజేపీని వ్యతిరేకించే కూటమి ఏర్పాటులో ముందుకు రావడం లేదు. దీంతో ఐక్యత పక్రియకు విఘాతం కలుగు తోంది. నిజానికి మోడీని దించాలను కుంటున్న నేతలు ఇప్పటికీ ఏకాభిప్రాయానికి రాలేదు. అసలు ఆయా పార్టీల్లో ఏం జరుగుతుందో తెలియక పార్టీ శ్రేణులు తికమకపడుతున్నారు. అలాగే ప్రధాని మోడీపైన ప్రజల్లో వ్యతిరేకత లేదనడానికి లేదు. అలాగని విపక్షాలపైనా ప్రజలకు ప్రేమలేదు. కాబట్టి మోడీకన్నా బెటర్ అన్న చర్చ వస్తే తప్ప ప్రజలు ఎవరినీ నమ్మరు. ఈ విషయాన్ని విపక్షాలు గుర్తించి ముందుకు సాగితేనే సఫలం అవుతారు.

# ఎపిలో ఉచిత పథకాల జోరు

## - బటన్ నొక్కడంపైనే జగన్ ప్రచారం - ఇదే అభివృద్ధిగా చిత్రీకరణ

**విజయవాడ,ఏప్రిల్25:** ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంపై దేశ వ్యాప్తంగా అన్ని స్థాయిలలో చర్చ జరగాల్సి ఉంది. జగన్ తన చేతికి ఎముక లేదన్నట్లుగా చేస్తున్న పందేరాల వల్ల ఖజానా వట్టిపోయింది. ఎన్నికలకు ముందే ఆదాయ మార్గాలపై దృష్టి పెట్టమని అధికారులను సిఎం జగన్ పదేపదే పురమాయించడం చూస్తే ఎంతగా అప్పుల్లో కూరుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. హామీలు ఇచ్చిన నేతలు అధికారంలోకి వచ్చాక డబ్బులను పందేరం చేస్తూ అభివృద్ధిని కుంటుపడేస్తు న్నారు. దాదాపుగా అన్ని రాష్ట్రాల్లో ఉచిత డబ్బు పంపిణీ అన్నది ఓ నినాదంగా మారింది. ఎపిలో జగన్ చేస్తున్న డబ్బుల పందేరం బహుశా దేశంలో ఎక్కడా ఉండదేమో. అధికారం కోసం రాజకీయ పక్షాలు బాధ్యతారహితంగా హామీలు గుప్పిస్తున్నాయి. రాష్ట్రాల్లో ఉచిత హామీలుకాని, ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలు అనేకం చేస్తున్నా వాటిని పట్టించుకోవడం లేదు. ఈ ఎన్నికల్లో ఇదే ప్రచారంగా జగన్ దూకుడు పెంచారు. మీ అందరి ఖాతాల్లో 58 నెలలుగా బటన్ నొక్కుతున్నానని చెబుతున్నారు. ప్రస్తుత రాజకీయాలతో పాటు, ఇతర వ్యవస్థలలో వేళ్లూనుకుంటున్న కులం, మతం, ప్రాంతీయ తత్వాలు దేశానికి చాలా ప్రమాదకరమని గుర్తించడం లేదు. కులం, డబ్బు, మతం, నేర స్వభావాలకు పెద్దపీట వేస్తున్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసే కన్నా అసాధ్యం అని నేతలు లేదా పాలకులు చెప్పలేక పోతున్నారు. నాయకులంతా నిర్దిష్టంగా చెప్పగలిగి ఉండాలి. అలాగే ఏ స్కీములు వృధా అయినవో వివరించాలి. అలాకాకుండా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేపథ్యంలో వాటిని గొప్పగా ప్రకటించుకోవడం సరికాదు. దీంతో ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశం ఉంటుంది. రైతు రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించడం ఏటా జరుగుతోంది. దీనిపై గతంలోనే ఆర్‌బిఐ ఓ మారు హెచ్చరించింది. వందల కొద్ది హామీలు ఇచ్చినప్పుడు వాటిని అమలు చేయగలమా లేదా అని అధికారంలోకి వచ్చివారు ఆలోచించడం లేదు. పార్టీతో తమకు ఏమి సంబంధం అని తప్పించుకోవచ్చు. కాని ఎన్నికల్లో ప్రచారం చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోరన్నది గుర్తించాలి. ఎపికి ప్రత్యేక హోదాపై ఇచ్చిన హామీ ఆచరణ సాధ్యం కాలేదు. దానిని కప్పిపుచ్చుకునేందుకు బిజెపి నానా తంటాలు పడింది. అది సాధ్యమైనదే అయితే కేంద్రం ఎందుకు ఇవ్వడం లేదన్నది ఆలోచన చేయాలి. తెలంగాణలో దళితులకు పదిలక్షల రూపాయల ఆర్థిక సాయం చేస్తామని బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రకటించి చేతులెత్తేసింది. దీనిపై కెసిఆర్ ఆలోచన చేయలేదు. ఓటమి చెందినా ఇవే పథకాలను అమలు చేయడం లేదని నిలదీస్తున్నారు. అలాగని వారిని పక్కన పెట్టాలని కాదు..వారికి ఉద్యోగ, ఉపాధి కోసం ఆలోచన చేయాలి. కులం,మతం, చూడవద్దు, ప్రాంతం, పార్టీ అని చూడకుండా కార్యక్రమాలను మాత్రం ముందుకు తీసుకుని వెళ్లాలి. ఆయా సంక్షేమ పథకాలను గుదిబండగా కాకుండా అబివృద్ధికి ఆనవాళ్లుగా చేయాలి. ఒకప్పుడు ఎన్.టి.ఆర్. రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తానంటే అప్పటి ఇతర రాజకీయ పక్షాలు ఆయనను తీవ్రంగా విమర్శించాయి. అవే పార్టీలు దానిని కిలో రూపాయికే బియ్యంగా మార్చాయి. ఇది ప్రజలపై ఎంతటి భారాన్నిమోపుతుందో




పాలకులు గమనించడం లేదు. ఇలాంటి పథకాలనుఏ పక్న పెట్టాలి. డబ్బుల పందురాన్ని పక్కన పెట్టి అభివృద్ధి కార్యక్రమాలకు పెద్దపీట వేయాలి. వనరులును ఉపయోగించి సంపద సృష్టించాలి. అప్పుడే దేశం బాగుపడగలదని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. ఉచిత పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలను దెబ్బతీయవద్దన్నారు.

# రాజధాని లేని రాష్ట్రం ఎపి మాత్రమే

## - పదేళ్లుగా ఎలావుందో ఇప్పుడూ అంతే - అమరావతిని భ్రమరావతి చేసిన జగన్, బాబు

## - విజయవాడ ప్రచారంలో నిప్పులు చెరిగిన షర్మిల

**విజయవాడ,ఏప్రిల్25:** గత ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్‌ను రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఏపీలో రాజధాని ఎక్కడో చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే రాజధాని లేని రాష్ట్రం ఎక్కడైనా ఉంటుందా అని ప్రశ్నించారు. వైస్‌ఎస్ జగన్ పాలనపై కాంగ్రెస్ నాయకురాలు వైఎస్ షర్మిల తీవ్ర ఆరోపణలు చేశారు. ఒక్కచాన్స్ అంటూ జగన్ సీఎం అయి ప్రజలను మోసం చేశారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ తరఫున ఆమె విజయవాడలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. ఒక్కసారి అవకాశమిస్తే అమెరికాలోని వాషింగ్టన్ డీసీని మించిన రాజధాని చేస్తానని జగన్



చెప్పారు. కానీ గెలిచాక ఏపీకి రాజధానే లేకుండా చేశాడని ఎద్దేవా చేశారు. ఏపీ అభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రానికి రాజధాని లేదు. - రాజధాని లేని రాష్ట్రం ఎక్కడా లేదు...మన రాష్ట్రానికే ఈ దుస్థితి. మనకు చేతిలో చిప్ప తప్ప ఏమి లేదు‘ అంటూ ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి వ్యాఖ్యలు చేశారు.జగన్, చంద్రబాబు, మోదీలపై తీవ్రస్థాయిలో విరుచుకుపట్టారు. చంద్రబాబు సిరంగపూర్ అన్నారని..త్రీడీ గ్రాఫిక్స్ చూపించి 30 వేల ఎకరాలు తీసుకున్నారని తెలిపారు. 2015 లో మోడీ వచ్చి భూమి పూజ చేసి.. యమునా నది నుంచి మట్టి తెచ్చి ఇచ్చారని.. ఇక మనకు చివరకు మిగిలింది మట్టే .

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణలో 12 సీట్లు గెలవాల్సిందే

మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో పటాన్ చెరులో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమికి కారణమైన వ్యక్తి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అని దుయ్యబట్టారు. భూ నిర్వాసితులను కేసీఆర్ మాదిరిగా ఎవరూ రైతులను ఇబ్బంది పెట్టలేదని, రెండేళ్ల క్రితం కేసీఆర్ కాళ్ళు మొక్కి ఎమ్మెల్సీ అయిన వ్యక్తి వెంకట్రామిరెడ్డి అని విమర్శించారు. సిద్దిపేట రైలు ఇచ్చిన మూరుడు హరీశ్ రావు అని అన్నారు. నయవంచన కు మారు పేరు కాంగ్రెస్ అని, దేశంలో, రాష్ట్రంలో పేదలను మోసగిం చింది కాంగ్రెస్ అన్నారు. మెదక్ గడ్డ మీద పుట్టింది రఘునందన్ రావు, మీ బిడ్డను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బీజేపీ బలం... బలగం కార్యకర్తలేనని అన్నారు.

## కాంగ్రెస్ వారసత్వపన్ను

శామ్ పిట్రోడా మాట్లాడుతూ.. అమెరికాలో వారసత్వ పన్ను ఉందని, ఇండియాలో కూడా తీసుకురావాలని కోరాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర వివాదస్పదం అయ్యాయి. ప్రజల సంపదను లాక్కునేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ప్రధాని మోడీ ఓటర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. మరోవైపు రాహుల్ గాంధీ ఇటీవల సంపద సర్వే చేస్తాని, సంపద పునర్విభజన చేస్తామని చెప్పడం కూడా వివాదాస్పదంగా మారింది. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై ప్రధాని మోడీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రాజస్థాన్ బన్స్వారాలో ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ.. '' కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మన సంపదను చొరబాటుదారులు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచాలని చూస్తోంది”అని ఆరోపించారు. గతంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఈ దేశ వనరులపై ముస్లింలకు తొలిహక్కు ఉందనే వ్యాఖ్యలను ప్రధాని ప్రస్తావించారు. కాంగ్రెస్ మన తల్లులు, సోదరీమణులు మంగళసూత్రాలను, బంగారాన్ని లాక్కోవాలని చూస్తోందని విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉంటే కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఓబీసీ రిజర్వేషన్ కోటాలో ముస్లిం కోటా వర్తింపచేస్తున్నట్లు ప్రకటించడం మరో వివాదాన్ని రాజేసింది.

## ఎన్నికల వేళా..

అలర్ట్ ప్రకటించింది.ఇదిలా ఉంటే మరిన్ని రోజులు ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అయితే ఈ ఎఫెక్ట్ పోలింగ్‌పై తీవ్ర ప్రభావం పడుతుందని ఎన్నికల సంఘం ఆందోళన చెందుతోంది.

## పదేళ్ల బిజెపి పాలనలో...

సాథ్.. సబ్ కా వికాస్ వంటి పెద్ద పెద్ద నినాదాలు ఇచ్చారు.. వాటి వల్ల ఏమైనా లాభం జరిగిందా అని ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా 18 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని.. వాటిని భర్తీ చేయడానికి మోదీ ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. భేటీ బచావో ? బేటీ పడావో అని నినాదమిచ్చారు.. మరి ఒక్క బేటీని అయినా బచాయించారా? ఒక్క బేటీ అయినా పడాయించారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఒక పార్టీ ఏమో దేవుడి పేరు చెప్పి ఓట్లు అడుగుద్ది.. ఇంకో పార్టీ ఏమో ఏ ఊరికి వెళ్తే ఆ ఊరి దేవుడి మీద ఒట్లు పెట్టుకుంటుందని కేసీఆర్ విమర్శించారు. ఒకడేమో ఓట్లు.. ఒకడేమో ఒట్లు ఇదే రాష్ట్రంలో జరుగుతుందని విమర్శించారు.

## కాళేశ్వరంపై అధికారులతో ...

జసిస్ట్ చంద్రఘోష్, ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. అవసరమైతే మాజీ సీఎం కేసీఆర్ ను పిలిచి మాకు కావాల్సిన సమాచారాన్ని తీసుకుంటామన్నారు. రెండు మూడు రోజుల్లో కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పేపర్ ప్రకటన ఇచ్చి ప్రజల అభిప్రాయ సేకరణ చేస్తా మన్నారు. నిపుణుల అభిప్రాయాలను తీసుకొని విచారణ మొదలు పెడతామని జస్టిస్ చంద్రఘోష్ అన్నారు.

## రిజర్వేషన్లు రద్దుకు

దీపాదాస్ మున్షీ, మంత్రులు కోమటిరెడ్డి, భట్టి ,పొన్నం పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రిజర్వేషన్లు ఉండాలా.. వద్దా అనే దానికి ఈ లోక్‌సభ ఎన్నికలు రెఫరెండం అని అన్నారు. బీజేపీ ఒక్క సీటు గెలిచినా రిజర్వేషన్ల హక్కులను కాలరాస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను కొనసాగిస్తామన్నారు. రిజర్వేషన్లు ఉండాలనేవాళ్ళు కాంగ్రెస్ కి, వద్దు అనేవాళ్ళు బీజేపీకి ఓటేయాలని సూచించారు. గత పదేళ్లుగా బీజేపీ ఆర్‌ఎస్‌ఎస్ ఎజెండాను అమలు చేసిందని సీఎం రేవంత్ ఆరోపించారు. సీఏఏ, ఆర్టికల్ 370రద్దు, రైతుల చట్టాలు ..ఇలా ప్రతిపక్షాలు వద్దని వారించినా కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిందన్నారు.

## కేరళ సీఎం బీజేపీతో రాజీపడ్డారు

తన సోదరుడు, వయనాడ్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థి రాహుల్‌గాంధీ అనేక కుంభకోణాల్లో తన పేరు వినిపిస్తున్నప్పటికీ, నరేంద్ర మోడీ ప్రభుత్వం విజయన్‌పై చర్యలు తీసుకోవడం లేదని చేసిన ప్రకటనకు కూడా ఆయన మద్దతు తెలిపారు. రాహుల్ గాంధీని నిరంతరం టార్గెట్ చేస్తున్న పినరయి విజయన్ పై ప్రియాంక గాంధీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కేరళలో ఏప్రిల్ 26న జరగనున్న రెండో విడత లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి బుధవారం తెరపడింది. కేరళలో ప్రచారానికి చివరి రోజున, ప్రముఖ సిపిఎం నాయకుడి పేరు అనేక స్కామ్‌లలో బయటపడిందని, అయితే నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రియాంక ఆరోపించారు. వాయనాడ్ లోక్‌సభ స్థానంలో ఏర్పాటు చేసిన వీధి సమావేశంలో ఆయన ఆరోపించారు, “కేరళ ముఖ్యమంత్రి కూడా రాహుల్ గాంధీపై దాడి చేస్తారు. ఆయన బీజేపీపై దాడి చేయరు.

ఒక వ్యక్తి సరైన దాని కోసం పోరాడినప్పుడు, అతనికి వ్యతిరేకంగా అన్ని దుష్ట శక్తులు కూడి వయనాడ్ నుండి మరోసారి కాంగ్రెస్ అభ్యర్థి.మోడీ ప్రభుత్వం చాలా మంది ప్రతిపక్ష నేతలను జైల్లో పెట్టిందని, అయితే కేరళ ముఖ్యమంత్రిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రియాంక గాంధీ ఆరోపించారు. ఇటీవల, విజయన్ తన ఎన్నికల ర్యాలీలలో పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ) సహా అనేక అంశాలపై రాహుల్‌ను విమర్శించారు. రాహుల్ గాంధీ తన ‘భారత్ జోడో యాత్ర’లో కూడా ఈ వివాదాస్పద చట్టంపై మౌనంగా ఉన్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీకి డిఎన్ఎ పరీక్ష చేయించాలని ఎల్‌డిఎఫ్ అనుకూల ఎమ్మెల్యే పివి అన్వర్ చేసిన ప్రకటనకు ప్రతిస్పందనగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఈ వ్యాఖ్య చేశారు.

# హైదరాబాద్ మాధవీలత ఆస్తులు 218 కోట్లు

## - నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి 32కోట్లు - నామినేషన్లలో ఆస్తుల వివరాల వెల్లడి





**హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణ రాష్ట్రంలో నామినేషన్ల ప్రక్రియ నేటితో ముగియనుండడంతో నామినేషన్ల జోరు అందుకుంది. ఈ నేపథ్యంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఇప్పటికే తమ నామినేషన్లను దాఖలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నేతలు వారు సమర్పించిన అఫిడవిట్లలో ఆస్తులు, అప్పుల వివరాలను కూడా వెల్లడించారు. ఇక హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతతన కుటుంబ చర, స్థిరాస్తుల విలువ రూ.218 కోట్లుగా వెల్లడించారు. హైదరాబాద్ లోక్‌సభ స్థానానికి మాధవీలత బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె దాఖలు చేసిన ఎన్నికల అఫిడవిట్ ప్రకారం.. తన కుటుంబ చరాస్తుల విలువ రూ. 165.46 కోట్లు కాగా, స్థిరాస్తుల విలువ రూ. 55.92 కోట్లుగా వెల్లడించారు. మొత్తం రూ.27.03 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్నారు. విరించి లిమిటెడ్, వినో బయోటెక్‌లలో తన పేరిట రూ.8.92 కోట్ల విలువైన షేర్లు, తన భర్త కొంపెల్ల విశ్వనాథ్ పేరిట రూ.56.19 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్‌లిస్టెడ్ కంపెనీలైన గజ్వేల్ డెవలపర్స్, పీకేఐ సొల్యూషన్స్, విరా సిస్టమ్స్‌లలో తన పేరిట రూ.16.27 కోట్ల షేర్లు, తన భర్త పేరిట రూ.29.56 కోట్ల విలువైన షేర్లు ఉన్నట్లు అఫిడవిట్‌లో పొందుపరిచారు. ఇక మొత్తం ఇద్దరి పేరిట 5 కిలోల బంగారం ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో 3.9 కిలోలు తన పేరుమీద కాగా, 1.11 కిలోల బంగారు ఆభరణాలు తన భర్త పేరిట ఉన్నట్లు వివరించారు. అయితే, సొంతంగా ఎలాంటి వ్యవసాయ భూములు, వాహనాలు లేవని పేర్కొనడం గమనార్హం. తనపై ఒక క్రిమినల్ కేసు కూడా ఉన్నట్లు మాధవీలత తన ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించారు. ఇక తాను పొలిటికల్ సైన్స్‌లో మాస్టర్స్ డిగ్రీ చేసినట్లు పేర్కొన్నారు.ఇకపోతే మాజీ మంత్రి జానారెడ్డి కుమారుడు రఘువీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నల్లగొండ లోక్‌సభ స్థానం నుంచి బరిలో నిలిచారు. ఆయన పార్టీ సీనియర్ నాయకులతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అఫిడవిట్‌లో తన పేరుతో రూ.32.04 కోట్ల ఆస్తులు ఉన్నట్లు పేర్కొన్నారు. అందులో ఆయన పేరున రూ.24,84,20, 025 ఆస్తులు ఉండగా, తన భార్య పేరున రూ.7,20,03,724 ఆస్తులు ఉన్నట్లు చూపించారు. వివిధ బ్యాంకుల నుంచి రూ.17,41,50, 500 అప్పుగా తీసుకున్నానని, భార్య పేరున రూ.25.29 లక్షలు అప్పులు ఉన్నట్లు తెలిపారు. కాగా, నల్లగొండ స్థానం కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ హోరాహోరీగా పోరాడుతున్నాయి. బీఆర్ఎస్ నుంచి నల్లగొండ అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డి పోటీచేస్తున్నారు.

# నిబంధనలు ఉల్లంఘించిన కాంగ్రెస్, బిజెపి

## ఇరు పార్టీల అధ్యక్షులకు ఇసి నోటీసులు

**న్యూఢిల్లీ,ఏప్రిల్25** లోక్‌సభ ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేస్తున్న పార్టీలు ఒకడుగు ముందుకేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని ఉల్లంఘిస్తున్నాయి. ఎంసీసీని ఉల్లంఘించినందుకుగానూ ఈసీ దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలకు షాక్ ఇచ్చింది. వివాదాస్పద వ్యాఖ్యలు చేసి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్‌ని అతిక్రమించినందుకు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఈసీ గురువారం నోటీసులు జారీ చేసింది.ఆయా పార్టీల నేతలు చేసిన వ్యాఖ్యలపై బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఏప్రిల్ 29 ఉదయం 11 గంటలలోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. అయితే ఈసీ నోటీసులో నిబంధనలు అతిక్రమించిన నేతల పేర్లను పేర్కొనకపోవడం గమనార్హం. 'సాధారణంగా పార్టీలు తమ అభ్యర్థులపట్ల బాధ్యత కలిగి ఉండాలి. వారి ఆదేశాలు లేకుండా ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దు. కానీ పార్టీల అధినేతలే ఈ కామెంట్లు చేస్తున్నారు. ఉన్నత స్థాయిలో ఉన్నవారి ప్రసంగాలు ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈసీ నిబంధనలు అతిక్రమించినందుకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత నడ్డా, ఖర్గేలపై ఉంది. తమ అభ్యర్థులు, ముఖ్యంగా స్టార్ క్యాంపెనర్ల ప్రవర్తనకు రాజకీయ పార్టీలు ప్రాథమిక బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఉన్నత స్థానాల్లో ఉన్న వ్యక్తుల ప్రచార ప్రసంగాలు మరింత తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటాయని తెలిపింది' అని ఈసీ తన నోటీసులో పేర్కొంది.మతం, కులం, వర్గం, భాష ప్రాతిపదికన విద్వేషం, విభజన సృష్టిస్తున్నారని బీజేపీ, కాంగ్రెస్‌లు ఈ మధ్యే పరస్పరం ఆరోపించుకున్నాయి. ఇటీవల, రాజస్థాన్‌లోని ఎన్నికల ర్యాలీలో ప్రసంగిస్తూ.. ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి దేశ సంపదను పంచవచ్చని అన్నారు. ఈ వ్యాఖ్యలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండించింది. ప్రధాని హిందువులు, ముస్లింలను విభజించాలని చూస్తోందని ఆరోపించింది. ఈసీ ప్రధాని వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ కోరింది. మరోవైపు రాహుల్ గాంధీ తన ర్యాలీలలో అనుచిత భాష ఉపయోగించారని బీజేపీ ఎన్నికల కమిషన్‌కి ఫిర్యాదు చేసింది. రాహుల్ గాంధీ తమిళనాడులో భాషా ప్రాతిపదికన ప్రజల్లో గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నించారని బీజేపీ ఆరోపించింది. దీంతో అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ పార్టీలకు ఈసీ నోటీసులు పంపింది. నోటీసుపై ఇరుపార్టీలు ఇంకా స్పందించలేదు. 2024 లోక్‌సభ ఎన్నికల తొలి దశ పోలింగ్ ఏప్రిల్ 19న ప్రారంభమైంది.

# షర్మిల చీరకట్టుపై ఇంత నీచంగా వ్యాఖ్యలా

## జగన్ వ్యాఖ్యలపై మండిపడ్డ చంద్రబాబు

**అమరావతి,ఏప్రిల్25:** వైఎస్ షర్మిల పసుపు చీర కట్టుకుని చంద్రబాబు ఇంటికి వెళ్లిందని పులివెందులలో వైఎస్ జగన్ చేసిన విమర్శలపై టీడీపీ అధినేత చంద్రబాబు మండిపడ్డారు. తోడబుట్టిన చెల్లెలి పుట్టుక పైనా... మహాలక్ష్మిగా భావించే ఇంటి ఆడబిడ్డ కట్టుకున్న చీరపైనా విమర్శలు చేసేవాడు ఒక ముఖ్యమంత్రా అని ప్రశ్నిస్తూ సోషల్ మీడియాలో స్పందించారు. ఎంత నీచం! ఇది కాదా వికృత మనస్తత్వం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పులివెందులలో నామినేషన్ వేసిన సమయంలో జగన్ బహిరంగభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా షర్మిలపై మండిప్డారు. ఆమెపై విమర్శలు చేస్తున్న సమయంలో షర్మిల పసుపు చీర కట్టుకుని చంద్రబాబు ఇంటికి వెళ్లిందని అన్నారు. తన కుమారుడి పెళ్లికి ఆహ్వానించడానికి చంద్రబాబు ఇంటికి షర్మిల వెళ్లారు. అప్పుడు ఆమె ధరించిన చీర గురించే జగన్ కామెంట్స్ చేశారు. నారా లోకేష్ కూడా జగన్ వ్యాఖ్యలను తప్పు పట్టారు. పులివెందుల జగన్ ప్రసంగంలో షర్మిలను వ్యక్తిగతంగా టార్గెట్ చేశారు. పసుపు చీర కట్టుకుని వాళ్ల కుట్రలో భాగమైన వీళ్లా వైఎస్సార్ వారసులు అని మండిపడ్డారు. అవినాష్ ఏ తప్పు చేయలేదని తాను నమ్మాను కాబట్టే.. టికెట్ ఇచ్చానన్నారు. అవినాష్ జీవితాన్ని నాశనం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ మధ్య కాలంలో కొత్తగా వైఎస్సార్ వారసులమని కొందరు ప్రజల ముందుకు వస్తున్నారని అది వారి కుట్రలో భాగమన్నారు. 'వైఎస్సార్ కుటుంబాన్ని టార్గెట్ చేసింది ఎవరు? నాన్నపై కక్షతో, కుట్రతో ఆయనపై కేసులు పెట్టింది ఎవరు?. ఆ కుట్రలు చేసిన పార్టీలో చేరిన వాళ్లు.. వైఎస్సార్ వారసులా? వైఎస్‌కు వారసులు ఎవరిని చెప్పాల్సింది ప్రజలేనన్నారు. జగన్మోహన్ రెడ్డి పులివెందుల ప్రసంగం ఒక్కసారిగా హాట్ టాపిక్ గామారింది. ఓ వైపు ఇద్దరు చె÷-లలెళ్లే వైఎస్ వివేకా హత్య వెనుక అవినాష్ రెడ్డి ఉన్నారని గట్టిగా ఆరోపిస్తున్నారు. సాక్ష్యాలు చూపించి మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఓ వైపు వైసీపీ నేత కోర్టుకు వెళ్లడంతో మాట్లాడకుండా గ్యాగ్ ఆర్డర్ ఇచ్చింది. ఆ ఆర్డర్ పై కోర్టుకు వెళ్లారు. ఇలాంటి సమయంలో అవినాష్ రెడ్డికి సీఎం జగన్ పూర్తి మద్దతు ప్రకటించడమే కాకుండా.. షర్మిల కట్టుకున్న చీరను బట్టి ఆమె టీడీపీతో కలిసి కుట్రలు చేస్తుందన్నట్లుగా మాట్లాటటం చర్చనీయాంశమవుతోంది. వైఎస్ అవినాష్ రెడ్డి, షర్మిల మధ్య కడప లోక్ సభలో పోటీ జరుగుతోంది. తమకు న్యాయం చేయాలని షర్మిల కొంగు పట్టుకుని అడుగుతున్నారు. ఈ క్రమంలో షర్మిల చీరపై జగన్ చేసిన విమర్శలు వైరల్ అవుతున్నాయి. ఓ ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న నేత.. ఏ మహిళ పట్ల అలా మాట్లాడకూడదని.. సొంత చెల్లిపై అలా మాట్లాడటం ఇంకా దుర్మార్గమన్న అభిప్రాయాలు సోషల్ మీడియాలో వ్యక్తమవుతున్నాయి.

# తిరుపతిలో వైకాపా, టిడిపి బాహాబాహీ

## - నామినేషన్ల దాఖలులో ఉద్రక్తత - లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టిన పోలీసులు

**తిరుపతి,ఏప్రిల్25:** తిరుపతిలో తెలుగుదేశం, వైసీపీ కార్యకర్తల ఘర్షణతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. చంద్రగిరి వైసీపీ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డితో కలిసి నామినేషన్ వేయడానికి తిరుపతి ఆర్డీవో కార్యాలయానికి వచ్చారు. ఇందు కోసం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వైసీపీ కార్యకర్తలు ఆర్డీఓ కార్యాలయం దగ్గర గుమికూడారు. అంతకు ముందే టీడీపీ అభ్యర్థి పులివర్తి నాని కూడా పెద్ద ఎత్తున ర్యాలీతో ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. నామినేషన్లు వేసేందుకు లోపలికి వెళ్లారు. వారు లోపలికి వెళ్లిన తర్వాత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిపై రాళ్ల దాడి జరిగిందంటూ వైసీపీ కార్యకర్తలు టీడీపీ కార్యకర్తలపై దాడులకు దిగారు. టీడీపీ కార్యకర్తలు ప్రతి దాడులకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకోవడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. అభ్యర్థులు ఇద్దరూ నామినేషన్లు వేసి వెళ్లిపోయేంత వరకూ చుట్టుపక్క ఎవర్నీ? ఉండనీయకుండా లాఠీచార్జ్ చేశారు. రెండు పార్టీల కార్యకర్తల్ని చెరో వైపు చెల్లా చెదురు చేశారు. కాసేపటి తర్వాత పరిస్థితి సద్దుమణిగింది. చంద్రగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఈ సారి ఒంగోలు నుంచి ఎంపీగా పోటీ చే?సతున్నారు. చంద్రగిరి నుంచి తన కుమారుడు మోహిత్ రెడ్డికి ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పించుకున్నారు. ఓ వైపు ఒంగోలులో ప్రచారం చేస్తూ.. మరో వైపు కుమారుడి రాజకీయాన్ని కూడా చక్కదిద్దుతున్నారు. ఈ రోజు నామినేషన్ వేయించేందుకు స్వయంగా వచ్చారు. మరో వైపు టీడీపీ నేత పులివర్తి నాని చావో రేవో అన్నట్లుగా రాజకీయం చేస్తున్నారు. ఆయన ఓ సారి దొంగ ఓట్ల వివాదంలో ఒంటిపై పెట్రోల్ పోసుకోవడంతో చాలా రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చింది. ఆయన భార్య సుధారెడ్డి కూడా చెవిరెడ్డిపై పోరాడు?న్నారు. పేదల ఇళ్లు తొలగిస్తున్న సందర్భంలో ఆమె అడ్డుకోవడానికి వెళ్తే పోలీసులు లాగి పడేసిన ఘటనలో ఆమె కాలు విరిగింది. తీవ్రమైన వేధింపుల మధ్య తాము రాజకీయం చేస్తున్నామని పులివర్తి వర్గీయులు అంటున్నారు. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురు పడితే పరిస్థితి ఉద్రిక్తంగా మారుతోంది. ఎన్నికల్లో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడే సమస్యాత్మక నియోజకవర్గాల్లో చంద్రగిరి కూడా ఉంటుందని భావిస్తున్నారు. గత ఐదేళ్లుగా రాజకీయాల్లో ప్రత్యర్థులు కన్నా.. వ్యక్తిగత శత్రువులు అన్నట్లుగా రెండు పార్టీలు మారిపోవడంతో సమస్యలు వస్తున్నాయి. ఈ ఎన్నికల్లో అవి మరింత ఎక్కువగా కనిపిస్తున్నాయి.

# అమరవీల స్థూపం వద్దకు రా..

## - రాజీనామా పత్రంతో నేను వస్తా.. నువ్వు వస్తావా? - రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదాం

## - నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా! - సిఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే హరీష్‌రావు సవాల్



**హైదరాబాద్,ఏప్రిల్25:** తెలంగాణ లోక్ సభ ఎన్నికల్లో భాగంగా మెదక్ రోడ్ షోలో ఎమ్మెల్యే హరీష్ రావు సంచలన కామెంట్స్ చేశారు. అమరవీల స్థూపం వద్దకు రాజీనామా పత్రంతో తాను వస్తానని.. నువ్వు వస్తావా.. అని ప్రశ్నించారు. ఆగష్టు 15 లోపు రుణమాఫీ చేయడం నిజమైతే, ఆరు హామీలు అమలు చేయడం నిజం అయితే అమరవీరుల స్థూపం వద్దకు రా.. రాజీనామా లేఖలను ఇద్దరం మేధావుల చేతిలో పెడదామన్నారు. నువ్వు చెప్పినవి అమలు చేస్తే తన రాజీనామా లేఖను ఆ మేధావులు, స్పీకర్?కి ఇస్తారు. ఒకవేళ చేయకుంటే నీ రాజీనామా లేఖను గవర్నర్?కు ఇస్తారని తెలిపారు. నువ్వు మాట మీద నిలబడే వాడివి అయితే రా అంటూ సవాల్ విసిరారు. ఉద్యమ కారులు అంటే బిఆర్ఎస్ పార్టీ అని కొనియాడారు. బీఆర్ఎస్ నాయకులను చూస్తే ఎండ కూడా బయపడుతున్నది అంటూ తమ శక్తి, స్థాయి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. 25 ఏళ్ళుగా మెదక్?లో గులాబి జెండా ఎగురుతున్నది. ఇతర జెండాలేవీ ఎగురలేదని గుర్తు చేశారు. మెదక్ జిల్లా గులాబి అడ్డా. మళ్ళీ బిఆర్ఎస్ గెలువబోతున్నదని జోస్యం చెప్పారు. 10 ఎళ్ళలో కేసీఆర్ ఏం చేశారని సీఎం రేవంత్ రెడ్డి అడుగుతున్నారు. కేసీఆర్ వల్లనే జిల్లా అయ్యింది. కొత్తగా నిర్మించిన కలెక్టరేట్ భవనం నిర్మించబడిందని చెప్పారు.

# కాంగ్రెస్‌లో చేరిన తుర్కయాంజాల్ ఛైర్మన్

## ఎమ్మెల్యే మల్‌రెడ్డి సమక్షంలో చేరిక

**హైదరాబాద్,ఏప్రిల్25:** బీఆర్ఎస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి, ఆయన సతీమణి 15వ వార్డు కౌన్సిలర్ వేముల స్వాతి, మునగనూర్ మాజీ ఎంపీటీసీ నక్క శ్రవంతి రమేష్‌గౌడ్, మున్సిపాలిటీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరినాయక్‌తో పాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘం నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. బుధవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి నివాసంలో వారంత కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ తుర్కయంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ, హరిత ధన్‌రాజ్ గౌడ్, వంశీధర్‌రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీకి చెందిన సీనియర్ నాయకులు ఒక్కొక్కరు మెల్లగా కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటిస్తూ వారంతా ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలువగానే బీఆర్ఎస్‌కు చెందిన 19వ వార్డు కౌన్సిలర్ కవిత శేఖర్‌గౌడ్, ఆ తర్వాత మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ప్రధాన అనుచరుడైన ఇంజాపూర్‌కు చెందిన నోముల కృష్ణగౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ ఛైర్మన్ సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు కొత్తకుర్మ సత్తయ్య, ఇంజాపూర్‌కు చెందిన కౌన్సిలర్ బొక్క రవీందర్‌రెడ్డి, కమ్మగూడకు చెందిన ప్రేంకుమార్‌తో పాటు అనేక మంది వార్డు స్థాయి నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. త్వరలో మరికొంత మంది కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డిని, కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకించిన వారే రంగారెడ్డి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్‌లో చేరడానికి ముందు వరుసలో నిలిచున్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పరిస్థితి అధ్వానంగా మారింది. ఏకంగా బీఆర్ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్‌రెడ్డి బుధవారం ఎమ్మెల్యే రంగారెడ్డి సమక్షంలో చేరడంతో బీఆర్ఎస్ పరిస్థితి మరింత అధ్వానంగా మారింది.కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకులు కొందరు బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ల చేరికను పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఎన్నికలకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డిని పూర్తిగా వ్యతిరేకించిన వారిని ఎందుకు చేర్చుకుంటున్నారని అధిష్ఠానంతో వాగ్వాదానికి దిగుతున్నారు. బీఆర్ఎస్ నాయకులను చేర్చుకోవద్దని సోషల్ మీడియా ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ వారందరిని కాంగ్రెస్‌లో చేర్చుకోవడం పట్ల వారు నిరుత్సాహంగా ఉన్నారు. కొన్ని వార్డుల్లో రాజకీయ ప్రత్యర్థులు కూడా ఒకే గూటికి రావడంతో పరిస్థితి ఎలా ఉండబోతుందోనన్న ప్రశ్న తలెత్తుతుంది.

# కవితకు బెయిల్ కోసం మొక్కులు

## కొండగట్టులో 116 కొబ్బరికాయలు కొట్టిన అభిమానులు

**జగిత్యాల,ఏప్రిల్25:** ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు మే 6వ తేదీకి వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆమెకు బెయిల్ రావాలని కోరుతూ కొండగట్టు ఆంజనేయ స్వామికి 116 కొబ్బరి కాయలు కొట్టారు. బోధన్‌కు చెందిన శేఖర్, శంకర్ కలిసి కొండగట్టు అంజన్నకు కొబ్బరికాయలు కొట్టి.. కవితకు బెయిల్ రావాలని ప్రార్థించారు.రౌస్ అవెన్యూ కోర్టులో బుధవారం ఈడీ తరఫున జోహెబ్ హుస్సేన్ వాదనలు వినిపిస్తూ కోర్టు అనుమతితోనే నిందితులు అప్రూవర్లుగా మారారని,వారిని అనుమానించడం కోర్టు నిర్ణయాన్ని తప్పుబట్టడ మేనన్నారు. ఈడీ వాదనలపై రిజాయిండర్ లిఖితపూర్వకంగా ఇస్తామని కవిత తరఫు న్యాయవాది నితీశ్‌రాణా తెలిపారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు బెయిల్ పిటిషన్‌పై మే 6న తీర్పు వెల్లడించనున్నట్టు తెలిపింది.

# ప్రజల ఆస్తులు కొట్టేసే పన్నాగంలో జగన్

## టిడిపి ప్రతినిధి పట్టాభిరామ్ ఆరోపణలు

**అమరావతి,ఏప్రిల్25:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తెలుగుదేశం సీనియర్ నేత పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గురువారం అమరాతిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా ప్రజల ఆస్తులు కొట్టేయడానికి జగన్ పన్నాగం పన్నారని, ఆయన పాదయాత్ర పేరుతో 'నాడు మార్నింగ్ , ఈవినింగ్ వాక్ చేశారని, ఆ సమయంలో ఎక్కడెక్కడ ఆస్తులు , స్థలాలు ఉన్నాయో వాటిపైనే జగన్ చూపు ఉండేదని ఆరోపించారు. ఎక్కడెక్కడ ఏయే భూములు దోచుకోవాలో అప్పుడే లిస్ట్ తయారు చేసుకున్నారని అన్నారు. అధికారంలోకి రాగానే ఆ స్థలాల దోపిడీపై జగన్ దృష్టి పెట్టారని, అసైన్డ్ భూములను లాక్కునేందుకు పేదలపై లాఠీఛార్జి చేయించారని, ప్రభుత్వ భూములు వేల ఎకరాలను తన అనుయాయుల పేరుతో దోచేశారని పట్టాభిరామ్ ఆరోపించారు. పరిశ్రమలు ఏర్పాటు పేరుతో అప్పనంగా అప్పగించేశారని, ఏ ప్రాంతంలో కూడా ఒక్క పరిశ్రమ లేదని, ఉద్యోగం, ఉపాధి లేదని విమర్శించారు. ఒక ప్రణాళిక బద్ధంగా ఈ భూదోపిడీ జరిగిందనేది వాస్తవమని.. ప్రభుత్వ ఆస్తులు కూడా తనఖా పెట్టిన ఘనుడు జగన్ అని దుయ్యబట్టారు. ఎపీ సచివాలయం కూడా తాకట్టు పెట్టిన ఘనుడు జగన్మోహన్ రెడ్డని, ఇక ప్రైవేటు ఆస్తులు మాత్రమే ఉండటంతో జగనన్న భూ రక్షణ కాదు...భూభక్షణ చేశారని పట్టాభిరామ్ విమర్శించారు. ప్రజల ఆస్తులకు జగన్ బొమ్మలతో సర్వే రాళ్లు వేశారని, అలాగే ఆస్తి పట్టాలపై జగన్ బొమ్మతో పత్రాలు ఇచ్చారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ఇప్పుడు ప్రైవేటు ఆస్తుల దోపిడీని మొదలు పెట్టారన్నారు. రీ సర్వే పేరుతో ఆస్తులు దోచుకున్న దుర్మార్గపు చరిత్ర జగన్‌దని, సైకో జగన్ రెడ్డి భూదాహానికి సుబ్బారావు కుటుంబం బలి అయ్యిందని ఆవేదన వ్యక్తం చేశారు. మళ్లీ జగన్‌కు అధికారం ఇస్తే మీ ఆస్తులు కోల్పోవాల్సి వస్తుందని, ఇటువంటి సైకో జగన్‌ను ప్రజలంతా తరమి కొట్టాలని, ఎన్డీఎ కూటమికి విజయం కట్ట బెట్టాలని పట్టాభిరామ్ పిలుపిచ్చారు.

# ముదురుతున్న ఎండలు

## గ్రామాల్లో మంచినీటి సమస్యలు

**కాకినాడ,ఏప్రిల్25:** వేసవి కాలం ముదరడంతో ప్రజలకు తాగునీటి ఇక్కట్లు మొదలయ్యాయి. చాలీచాలని నీటితో కాలం నెట్టుకొస్తున్నారు. ఇప్పుడు అదనంగా కరెంటు కోతలతో ఏ రోజు నీరు వస్తుందో తెలియని పరిస్థితి. గ్రామాల ప్రజల దాహార్తి తీర్చే నిర్వహణ తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. ఆయా ప్రాంతాల్లో తరచూ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీల వల్ల కొన్ని గ్రామాలకు నీటి సరఫరా జరగడంలేదు. గత నెల రోజులుగా కరెంటు కోతలతో నీటి ఇబ్బందులు మరింత పెరిగాయి. కొన్ని గ్రామాలకు రెండు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరుగుతోంది. కొన్నిచోట్ల కాంట్రాక్టు సిబ్బందికి ఎనిమిది నెలలుగా జీతాలు లేక ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టుకు లక్షలు వెచ్చించి ప్రత్యేక విద్యుత్ లైన్ ఏర్పాటు చేసుకున్నా కరెంటు కోతలతో ప్రయోజనం లేకుండా పోయింది. మందు వేసవిలో గ్రామాల తాగునీటి సరఫరా భారంఆ మారుతోంది.

అత్యవసర సేవల్లో ఉన్న తాగునీటి సరఫరా విషయంలో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# టిడిపికి పెరుగుతున్న ఆదరణ: సోమిశెట్టి

**కర్నూలు,ఏప్రిల్25:** రాష్ట్రంలోవైసీపీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని జిల్లా టిడిపి అధ్యక్షుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అరాచక పాలనతో ప్రజలు విసిగెత్తిపోయారని మండిపడ్డారు. జనానికి రూపాయి పంచి పది రూపాయలు దోపిడి చేస్తున్నారని విమర్శించారు. నిత్యావసర సరుకులు, డీజల్, పెట్రోల్, గ్యాస్ ధరలతో పాటు ఆర్టీసీ, విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై ఆర్థికభారం వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.100 చెల్లించి టీడీపీ సభ్యత్వ నమోదు చేసుకునే కార్యకర్తలకు రూ.2లక్షల వరకు ప్రమాదబీమా సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. ఎన్‌డిఎ ప్రచారానికి బ్రహ్మాండంగా స్పందన వస్తోందని అన్నారు.

# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో సత్తా చాటిన గిరిజన బిడ్డ



**జూలూరుపాడు ఏప్రిల్,25:** ఇంటర్మీడియట్ (ఎంపీసీ)ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో జూలూరుపాడు మండలం సూరారం గ్రామానికి చెందిన నిరుపేద గిరిజన బిడ్డ బానోత్ అంజలి సత్తాచాటారు. జూలూరుపాడు మండలం అటవీ ప్రాంతంలోని మారుమూల గ్రామంలో నిరుపేద కుటుంబంలో బాణోత్ నరసింహారావు, జ్యోతి దంపతులకు జన్మించి, ఐదవ తరగతి వరకు సూరారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని, ఆరో తరగతి నుండి పదవ తరగతి వరకు భద్రాచలంలోని గురుకుల పాఠశాలలో చదువుకున్నారు ,మంచి మార్కులతో చదువుకుంటున్న అంజలిని ఆమె తల్లిదండ్రులు మరింత పట్టుదలతో బాగా చదివించాలని ఇంటర్మీడియట్ లో ఖమ్మంలో శ్రీ చైతన్య కాలేజీలో చేర్పించారు. తల్లిదండ్రుల ఆశలను అడియాసలు చేయకుండా పట్టుదలతో చదివి 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. అంజలి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది మారుమూల గ్రామమైన సూరారం గ్రామానికి మంచి పేరు తెచ్చిన సందర్భంగా గ్రామస్తులు ఆమెను అభినందించి ప్రశంసలతో ముంచెత్తారు.

# ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా అదనపు వైద్యా అధికారి



**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 25** //గురువారం ఎర్రగుంట ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రంలో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి భద్రాచలం, డాక్టర్ బాస్కర్ నాయక్ ఉదయం విజిట్ చేసి వైద్య శాలలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సమిక్ష చేయటం జరిగింది. మండల వైద్యా అధికారి డాక్టర్ ప్రియాంక, తన్మయిల తో కలిసి అట్టి సమావేశంలో పాల్గొని. ముఖ్యంగా గురువారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా మీటింగ్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని. మలేరియా పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. తదనంతరం పీహెచ్సీలో అమ్మ కోసం క్లినిక్ గర్భిణి స్త్రీలకు క్లినికులను విధిగా పరిశీ లించి తగు సలహాలు, సుచనలు చేయడం జరిగింది. ప్రసనానంతరం స్త్రీలకు కొన్నిప్రత్యేక మైన సమస్యలు వచ్చే అవకాశం వుంది. కావున ఈ అమ్మ కోసం క్లినిక్ లో చూపించుకోవాలని తెలియజెయడం జరిగింది. సిబ్బంది అందరూ వారి, వారి లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని, లేనియెడల తగు చర్యలు తీసుకుంటామని తెలియచేయడం జరిగింది. అదే విధంగా ఆసుపత్రిలోని ప్రయోగశాలను తనిఖీ చేసి, శాంపిమ్స్ ను తగు సమాయం లో టీ హబ్, కొత్తగూడెం పంపించాలని, రిపోర్ట్స్ రోగుల కు అందజేయాలని చెప్పడం జరిగింది. ఔషధ శాల మందుల గదిని తనిఖీ చేసి ఎండ కాలంలో వుండ వలసిన మందులు ఎక్కువ శాతం నిల్వ ఉంచుకో వాలిని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది, పి హెచ్ ఎన్ ఓ ఇస్థిరారాణి, హెచ్ ఈ ఓ కృష్ణయ్య, హెచ్ వి సిరారాణి, ఎంపీ యు ఏ (మగవారు) రాందాస్, ఫార్మసీ ప్రసాద్, ఎల్ టి కళ్యాణ్, ఎంపీ యు ఏ (ఆడవారు) సుశిల, ప్రేమలత, వాణి, జ్యోతి, పుష్పరాజ్యం, ఎం ఎల్ హెచ్ పి హేమలత, సోనియా, దుర్గ భవాని, పారామెడికల్ ఆఫీసర్ ఐ వవెంకటేశ్వర రావు, పీహెచ్సీ సిబ్బంది శంకర్, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహొత్సవం





**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 25** //భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ ఆలయం లో విగ్రహ ప్రతిష్ట మహొత్సవం ఆలయాల అభివృద్ధి, నిర్మాణ ప్రదాత మారగాని. శ్రీనివాసరావు కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. మారగాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమాలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్నారు. ఘనంగా ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహానికి పాలాభిషేకం ,జలాధి వాసము మరియు నవనీతాధివాసం మరియు ధాన్యాధివాసం అంగరంగ వైభవంగా కొనసాగుతోంది. అన్నపురెడ్డిపల్లి శివాలయ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు అమ్మ వారికి శంకు చక్రాలతో పాలాభిషేకం చేశారు. ఈరోజు ఉదయం 11 గంటలకు ప్రతిష్ట మహొత్సవం కలదు. ముత్యాలమ్మ విగ్రహ ఊరేగింపుగా నూతన ఆలయంకు యాగశాల ప్రవేశం పుణ్యాహవా చనముతో గణపతి పూజలు ముగిసాయి. హొమాలు చేస్తున్న అర్చకులు యావన్మంది భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

# కరెంట్ షాక్ తో చనిపోయిన కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు



**ములకలపల్లి ఏప్రిల్ 25 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలం పాత గంగారం గ్రామ పంచాయతీ అల్లి గుంపు గ్రామంలో పెనుబల్లి సాగర్గత 20 రోజుల క్రితం కడప జిల్లా పులివెందులలో కరెంట్ షాక్ తో చనిపోయి నా ములకలపల్లి మండలం ములకలపల్లిమండలం పాత గంగారం పంచాయతీ గ్రామానికి చెందిన పెనుబల్లి సాగర్ కినివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పుల రాంబాబు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ వేసిన వరంగల్ జిల్లా ధర్మ సమాజ్ పార్టీ ఎంపీ అభ్యర్థి మేకల.సుమన్




**వరంగల్ అర్బన్ న్యూస్**
ఎంపీ అభ్యర్థుల నామినేషన్ చివరి రోజు సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ వరంగల్ జిల్లా ఎంపీ అభ్యర్థి మేకల.సుమన్ భారీ ర్యాలీ తో వెళ్లి నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ర్యాలీకి ముందుగా హన్మకొండలోని అంబెడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీగా వెళ్లి నామినేషన్ వేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి మేకల.సుమన్ మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాలు భారత దేశాన్ని అగ్రకుల రాజకీయ నాయకులు ప్రజల్ని అబద్ధపు మాటలతో హామీలు ఇస్తూ ప్రజల్ని మోసం చేస్తూ ఇంకా 70 శాతం ప్రజలు పేదరికం లోనే మగ్గి పోతున్నారు ఇలాంటి విషయాలను ప్రజలకు వివరించి ప్రజలను కాపాడుకొనే పనిలో ఉంటూ భారత రాజ్యాంగ రక్షణ గా ధర్మ సమాజ్ పార్టీ పనిచేస్తుంది అని తెలిపారు. భారత రాజ్యాంగ రక్షణ కు మద్దతుగా ప్రజలందరూ ధర్మ సమాజ్ పార్టీ కి అనుకూలంగా ధర్మ సమాజ్ పార్టీకి ఎలక్షన్ కమిషన్ సూచించిన చెప్పుల గుర్తుకు ఓటు వేయాలని ప్రజలందరినీ మేకల.సుమన్ కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిబాబా గారు మరియు వరంగల్ ఉమ్మడి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు కేడల ప్రసాద్, కొట్టె యేసోబు, కోగీల రూప, రొడ్డ మురళీకృష్ణ, ఎండి సలీం, కండే రవి, బాబు, సిలివేరు రవి, సునీల్, విష్ణు, అరుణ్, అశోక్, రత్నాకర్, మేడిగే సతీష్, రౌతు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# JEE మెయిన్స్ లో మెరిసిన బ్రిలియంట్ విద్యార్థి



**బూర్గంపహాడ్: ఏప్రిల్, 25**

గురువారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో బి. ఆదిత్య ఆల్ ఇండియాలో 12678వ ర్యాంక్ తో సారపాక స్థాయిని జాతీయ స్థాయిలో నిలిపి కార్పోరేట్ కాలేజ్ లకు ధీటుగా సారపాకలో ఎవరూ సాధించని ర్యాంక్ ను సాధించి అడ్వాన్స్ లో అర్హత సాధించి అందరిని అబ్బురపరిచారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి.ఎన్.ఆర్ బి. ఆదిత్య కి స్వీట్స్ తినిపించి మెమెంటో, మెడల్ ను అందించి అభినందించారు. అనంతరం బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతం అయిన సారపాక, భద్రాచలం వంటి ప్రాంతాల నుండి ఎంసెట్, నీట్, మెయిన్స్ లో ర్యాంక్ లు సాధించడమే లక్ష్యంగా బ్రిలియంట్ విద్యా సంస్థ ముందుంటుందని రాబోయే రోజుల్లో కూడా ఇలానే జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా ర్యాంక్ లు సాధించి విధ్యార్థుల భవిష్యత్తు కు మార్గ దర్శకం అవుతాము అని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి.ఎన్. ఆర్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

# ఇంటర్ పరీక్ష ఫలితాలలో స్టేట్ ర్యాంక్ సాధించిన నాగపురి హాసిని



**వరంగల్ అర్బన్ న్యూస్**
ఇంటర్ పరీక్ష ఫలితాలలో వరంగల్ అండర్ రైల్వేగేట్ ప్రాంతానికి చెందిన నాగపురి హాసిని ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపీసీలో స్టేట్ ర్యాంక్ సాధించినట్లు బుధవారం హాసిని తల్లిదండ్రులు శుభ రాజేందర్ తెలిపారు. హాసినికి 440 మార్కులకు గాను 438 మార్కులు వచ్చినట్లు వారు తెలిపారు. హాసిని ఎనిమిదో తరగతి నుంచి పదవ తరగతి వరకు కరీమబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకున్నట్లు చెప్పారు.

# రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే నేత కార్మికుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి

బిజెపి రాష్ట్ర అధికార ప్రతి నిధి శ్రీమతి రాణి రుద్రమరెడ్డి

**రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల పట్టణంలోని తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీలో అంకారపు మల్లేశం ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం వారి కుటుంబం రోడ్డుపాలై అయిందని సిరిసిల్లలో నేత కార్మికుల ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు మేము నేతకార్మికులకు 50కోట్లు మంజూరు చేయించినమని ప్రగాడబాలు చెప్పుకోంటిరి కదా మరి ఈరోజు సిరిసిల్ల లో నేత కార్మికులు ఎందుకు ఆత్మహత్య చేసుకుంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి తాటతీస్తా మెడలు వంచుతా తొడలు కొడతా అని అంటున్నాడు కదా నీకు ప్రజలు ఓటేసి గెలిపించిది ప్రభుత్వం ఇచ్చింది ఇం దుకేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కసారైనా సిరిసిల్లకు ఎందుకు రాలేకపోతున్నావు నేత కార్మికులకు ఎందుకు భరోసా కల్పించలేకపో తున్నావు ఇందుకేనా నిన్ను ప్రజలు ఓటేసి గెలిపించింది మా బండి సంజయ్ దీక్ష చేస్తా అంటే ఆరోజు పెద్ద ప్రగడ్బాలు మాటలు మాట్లాడారు కదా కాంగ్రెస్ నాయకు లు ఈ నేతన్నల ఆత్మహత్యలు కన్పించడం లేదా నేతన్న ల ఆత్మహత్యలు ఆగకపోతే సిరిసిల్లకు కచ్చితం గా బండి సంజ య్ ని దింపుతాం దీక్ష చేపడతామని అన్నారు, ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే నేత కార్మికుల ఆత్మహత్యలు ఆగాలంటే... నేత కార్మికులకు పని కల్పించాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ బిజెపి అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ఆడెపు రవీందర్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ పదేళ్ల పాలనలో ప్రజలపై భారాలు.. కార్పొరేట్లకు వరాలు

**బీజేపీని ఓడించి దేశాన్ని రక్షించాలి బండి సంజయ్ కి ఓటు అడిగే అర్హత లేదు**
**సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యులు టి స్కైలాబ్ బాబు.**

**రాజన్న సిరిసిల్ల :** పదేళ్ల దేశాన్ని పాలించిన బీజేపీ దేశానికి 10 పైసల మేలు కూడా చేయలేదని దేశ ప్రజలపై పెను భారాలు మోపి బడా కార్పొరేట్లకు వరాలు ఇచ్చిందని, మతవిద్వేషాలు రెచ్చగొట్టిన మతోన్మాద బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు గురువారం సిరిసిల్లలోని బి వై నగర్ సిపిఎం జిల్లా కార్యాలయంలో జరిగినఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా కమిటీ సభ్యురాలు జవ్వాజీ విమల అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ 2014 అధికారంలోకి వచ్చే ముందు నరేంద్ర మోడీ స్విట్జర్లాండ్ లో ఉన్న నల్ల ధనాన్ని100రోజుల్లో తెచ్చి దేశప్రజల ఖాతాల్లో 15 లక్షల రూపాయల చొప్పున జమ చేస్తామని చెప్పి పదేండ్లు అయినా పది పైసలు ఎందుకు ఇవ్వలేదో చేప్పాలన్నారు. నోట్ల రద్దు జిఎస్టి వంటి పెను భారాలతో పేద మధ్యతరగతి ప్రజలను నడ్డి విరిచారని, అంబానీ ఆదాని వంటి కార్పోరేట్ శక్తుల ఆదాయం పెంచే విధంగా లక్షల కోట్ల రాయితీలు ఇచ్చారన్నారు పేదలపై భారాలు కార్పొరేట్లకు వరాలు ఇది బిజెపి నీతి అని విమర్శించారు. రైతు వ్యతిరేక చట్టాలు తెచ్చి 750 మంది రైతులను పొట్టను పెట్టుకున్నారని చెప్పారు నేటికీ పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వలేదని విమర్శించారు కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లు తీసుకొచ్చి పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు బీజేపీని ఓడించి దేశాన్ని కాపాడలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో నలుగురు స్నేహితులు మృతి : మరణంలోనూ వీడని స్నేహం



**వరంగల్ జిల్లా వర్ధన్నపేట న్యూస్ ప్రతినిధి**
వరంగల్ జిల్లా:వర్ధన్నపేట పట్టణ శివారు ఆకేరు వాగు వంతెన వద్ద వరంగల్-ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు ఇంటర్ విద్యార్థు లు మృతి చెందారు. వీరంతా 17 ఏళ్ల వయసు వారే. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వర్ధన్నపేటకు చెందిన పొన్నం గణేశ్, ఇల్లంద గ్రామానికి చెందిన మల్లేపాక సిద్ధు, వరుణ్ తేజ్, పొన్నాల ఆనిల్ కుమార్లుగా గుర్తింపు..బిఒకే ద్విచక్ర వాహనంపై ఇల్లంద నుంచి వర్ధన్నపేట వైపు వెళుతుండగా.. ఎదు రుగా వస్తున్న ప్రయివేటు ట్రావెల్స్ బస్సు ఢీ కొట్టింది. ఈ బస్సు హనుమకొండ జిల్లాలో బుధవారం నిర్వహించిన ఎన్నికల సభకు ప్రజలను తరలించి తిరిగి ఖాళీగా వెలుతున్న క్రమంలో ఈ ఘటన జరిగినట్టు తెలిసింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా. తీవ్రంగా గాయపడిన ఓ విద్యార్థి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీరిలో గణేశ్ బుధవారం వెల్లడైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తీర్ణుడయ్యాడు. అతను తన ముగ్గురు స్నేహి తులతో కలిసి సాయంత్రం విందు చేసుకొని ఒకే ద్విచక్ర వాహనంపై తిరిగి ఇళ్లకు వెళు తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాద తీవ్రతకు నలుగురు విద్యా ర్థులు సుమారు 50 మీటర్ల దూరంలో చెల్లాచెదురుగా ఎగిరి పడ్డారు.
వీరంతా వారి తల్లిదండ్రు లకు ఒక్కరే కుమారులు. ఇల్లంద గ్రామానికి చెందిన ముగ్గురు ఒకే రోజు చనిపో వడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనా స్థలం వద్ద మలుపు ఉండటం.. రెండు వాహనా లు వేగంగా రావడంతో ప్రమాదం జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు.

# ధోనీని కలవాలని ఉంది

## 103 ఏళ్ల సీఎస్కే సూపర్ అభిమాని



మహేంద్ర సింగ్ ధోనీ అంటే ఇష్టపడని అభిమానులు ఎవరూ ఉండరు. ఆయనకు దేశ వ్యాప్తంగా కాదు.. ప్రపంచ వ్యాప్తంగా అభిమానులు ఉన్నారు.. ఫుల్ క్రేజ్ కూడా ఉంది. తాజాగా.. ధోనీ ఐపీఎల్ లో ఆడుతున్న సంగతి తెలిసిందే. ఆయనకిదే చివరి సీజన్ అని అందరూ అనుకుంటున్నారు. ఈ క్రమంలో.. అభిమానులు తలాను చూసేందుకు స్టేడియానికి పోటెత్తుతున్నారు. చిన్న చితకా అని తేడా లేకుండా మహీ కోసం బారులు తీరున్నారు. ఇదిలా ఉంటే.. ధోనీకి అమ్మాయిలు, అబ్బాయిలతో పాటు చిన్న పిల్లలు కూడా ఎక్కువ సంఖ్యలోనే అభిమానులు ఉన్న సంగతి తెలిసిందే. అయితే.. అతనికి 103 ఏళ్ల తాత.. రాందాస్ అనే వీరాభిమాని ఉన్నాడు. కాగా.. చెన్నై ఫ్రాంచైజీ రిలీజ్ చేసిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అందులో ఓ వ్యక్తి.. రాందాస్ తాతను మీరు ఎంఎస్ ధోనిని కలవాలనుకుంటున్నారా? అడిగిన ప్రశ్నకు.. రాందాస్ కొంచెం చిరునవ్వుతో 'అవును.' అని చెప్పారు. ఈ వీడియోలో 103 ఏళ్ల సీఎస్కే అభిమాని రామ్‌దాస్.. ధోని మరియు ఫ్రాంచైజీపై తనకున్న ప్రేమను వెల్లడించాడు. రాందాస్ క్రికెట్ అభిమాని. నేటికీ అతను క్రికెట్ మ్యాచ్‌లు చూస్తాడు. కానీ.. క్రికెట్ ఆడటానికి భయపడతాడు. సీఎస్కేని ఉత్సాహపరచడం.. ఐపీఎల్ మ్యాచ్‌లు చూడటం చాలా ఇష్టం. చెన్నైతో తలపడే ఢిల్లీ ఐపీఎల్ మ్యాచ్‌ను చూడటానికి ఢిల్లీ వెళ్లాలనుకుంటున్నారా అని రాందాస్‌ను అడగగా.. ఆయన నవ్వుతూ.. నేను ఢిల్లీ వరకు నడుచుకుంటూ వెళ్లి చూస్తానని చెప్పారు. ఈ వీడియోలో రాందాస్ మాట్లాడుతూ.. స్కూల్‌లో చదువుతున్నప్పుడు క్రికెట్‌పై ఆసక్తి ఉండేదన్నారు. అయితే దెబ్బలు తగులుతుందనే భయం ఉండేది.. బౌలింగ్ చేస్తాను.. క్రికెట్ అంటే ఇష్టం, క్రికెట్ ఆడాలంటే భయం.. అని చెప్పుకొచ్చారు. '20 ఓవర్ల ఆట త్వరగా ముగుస్తుంది. కావున నాకు అది ఇష్టం.' అని చెప్పారు. మరోవైపు.. రాందాస్ ఇప్పటికీ చెన్నై జట్టుకు ధోనీనే కెప్టెన్‌గా భావిస్తున్నాడు. ఇదిలా ఉంటే.. సీఎస్కేకు చాలా సంఖ్యలో అభిమానులు ఉన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా.. శరవణన్ హరికి సీఎస్కే అంటే పిచ్చి. తాను చెన్నై మ్యాచ్ ఎక్కడ జరిగినా అక్కడ వాలిపోతాడు. తన ఒంటికి పసుపు రంగు వేసుకుని, సీఎస్కే జెర్సీలో వెళ్లి జట్టును ఉత్సాహపరుస్తాడు.

# ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ అవకాశాలున్నాయా?



ఐపీఎల్ 2024 సీజన్ 17 ఆరంభానికి ముందే ఏ జట్టూ ఎదుర్కోనంత ట్రోలింగ్ ముంబై ఇండియన్స్ ఎదుర్కొంటూ వచ్చింది. ఇక టోర్నీ ప్రారంభమయ్యా ఆ ట్రోలింగ్ మరింత ఎక్కువైంది. ట్రోలింగ్‌కు తగ్గట్టే ఆ జట్టు ఆటతీరు ఉంది. ఇప్పటి వరకూ కేవలం 6 పాయింట్లే సాధించిన ముంబైకు ప్లే ఆఫ్ చేరే పరిస్థితి ఉందా లేదా.. ఐపీఎల్ 2024 సీజన్ 17లో జట్టు యాజమాన్యం ఒక్కసారిగా కెప్టెన్‌ను మార్చి విమర్శలపాలైంది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా ఉన్న హార్దిక్ పాండ్యాను తెచ్చుకుని రోహిత్ శర్మను పక్కనబెట్టి సారధ్య బాధ్యతలు అప్పగించింది. దాంతో సహజంగానే రోహిత్ అంటే పడిచచ్చే ఫ్యాన్స్ ఒక్కసారిగా ముంబై ఇండియన్స్ జట్టుకు దూరమయ్యారు. ట్రోలింగ్ ప్రారంభించారు. భారీగా సోషల్ మీడియాలో అన్‌ఫాలో అవడం చర్చనీయాంశంగా మారింది. ఇదంతా ఓ ఎత్తైతే టోర్నీ ప్రారంభం అయ్యాక ఆ జట్టు ఆటతీరు మరింత విమర్శలకు దారితీసింది. కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ఓ రేంజ్‌లో ఆడుకోవడం ప్రారంభించారు నెటిజన్లు. హార్దిక్ పాండ్యా ఆట కూడా అలానే ఉంది. ముంబై ఇండియన్స్ ఇప్పటి వరకూ 8 మ్యాచ్‌లు ఆడగా కేవలం మూడింట మాత్రమే విజయం సాధించి ఆరు పాయింట్లు దక్కించుకుంది. పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉంది. తాజాగా రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓటమిపాలైంది. ఇప్పుడిక ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్ చేరాలంటే మిగిలిన ఆరు మ్యాచ్‌లను భారీ రన్‌రేట్‌తో గెలవాల్సి ఉంది. ఒక్క మ్యాచ్ ఓడినా ప్లే ఆఫ్ అవకాశాలు పోగొట్టుకుంటుంది. ఈ నెల 27న ఢిల్లీ కేపిటల్స్ జట్టుతోనూ, లక్నో సూపర్ జెయింట్స్‌తోనూ, మే 3న కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టుతోనూ, 6వ తేదీన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతోనూ, 11న మరోసారి కేకేఆర్‌తోనూ, 17న లక్నో సూపర్ జెయింట్స్‌తోనూ తలపడనుంది. ఈ ఆరు మ్యాచ్‌లు భారీ రన్‌రేట్‌తో గెలిస్తే 12 పాయింట్లు సాధించడం ద్వారా మొత్తం 18 పాయింట్లతో ప్లే ఆఫ్‌కు చేరుకునే పరిస్థితి ఉంటుంది. కానీ ముంబై ఇండియన్స్ ఫామ్ చూస్తుంటే ఇది దాదాపుగా అసాధ్యంగానే ఉంది.

# సొంత ఆటగాడినే హేళన చేస్తారా?: వసీమ్ అక్రమ్

రోహిత్ శర్మ స్థానంలో ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన హార్దిక్ పాండ్యాపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరుగుతోంది. ఐపీఎల్ 2024 మ్యాచ్‌ల సందర్భంగానూ ప్రేక్షకులు అతడిని హేళన చేశారు. ముఖ్యంగా వాంఖడేలో ఫాన్స్ హార్దిక్‌ను ఆటాడుకుంటున్నారు. దీనిపై ఇప్పటికే మాజీ క్రికెటర్లు ఫ్యాన్స్ తీరును తప్పుబట్టారు. అయినా వారిలో ఎలాంటి మార్పు లేదు. తాజాగా పాకిస్థాన్ మాజీ స్టార్ వసీమ్ అక్రమ్ ఫ్యాన్స్‌పై మండిపడ్డాడు. సొంత ఆటగాడినే హేళన చేస్తారా?, ఇకనైనా ట్రోలింగ్ ఆపండి అని ఫ్యాన్స్‌కు విజ్ఞప్తి చేశాడు. వసీమ్ అక్రమ్ తాజాగా ఓ క్రీడా ఛానెల్లో మాట్లాడుతూ%ఔ% 'హార్దిక్ పాండ్యా విషయంలో మున్ముందు ఎలాంటి పరిణామాలు జరుగుతాయనేది ఆందోళనకరంగా మారింది. భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లో ఓ సమస్య ఉంది. ఏ విషయాన్ని మనం అంత ఈజీగా మరిచిపోం. హార్దిక్‌కు కొడుకు ఎప్పుడు పుట్టాడు, 20 ఏళ్ల కిందట అతడు ఎలా కెప్టెన్ అయ్యాడనే విషయాలను మన పిల్లలకూ చెబుతాం. ఇక నుంచైనా అభిమానులు నిశ్శబ్దంగా ఉండాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే అతడు భారత ఆటగాడు. ముంబై జట్టుకు ఆడుతున్నాడు. మీ దేశాన్ని గెలిపించడానికి ఆడే ఓ ప్లేయర్' అని అన్నాడు.'2024 సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు వెళ్లేందుకు ముంబైకి ఇంకా అవకాశం ఉంది. సొంత ఆటగాడిని హేళన చేయడానికి మరే పాయింట్ మీ (ఫ్యాన్స్) దగ్గర లేదు. ఇప్పటికే అతడిపై విమర్శలు గుప్పించారు. ఇకనైనా విమర్శలను ఆపండి. ఫ్రాంచైజీ క్రికెట్‌లో కెప్టెన్సీ మార్పులు సహజం. చెన్నై కెప్టెన్ మారాడు.

జట్టు ప్రయోజనాల్లో భాగంగా కఠిన నిర్ణయాలు ఉంటాయి. ముంబై కూడా అలానే చేసి ఉండొచ్చు. వ్యక్తిగతంగా ఎలాంటి నిర్ణయాలు ఉండవు. రోహిత్ శర్మను మరో ఏడాది పాటు కొనసాగిస్తే బాగుండేదని నా అభిప్రాయం. వచ్చే సీజన్‌లో హార్దిక్‌ను కెప్టెన్‌గా చేస్తే బాగుండేది. అప్పుడు ఎలాంటి వివాదం, విమర్శలు వచ్చేవి కావు' అని వసీమ్ అక్రమ్ పేర్కొన్నాడు.

# మహిళల టి20 క్రికెట్ లో తాజాగా పెను సంచలనం

## ఒక్కపరుగు ఇవ్వకుండానే 7 వికెట్లు పడగొట్టిన బౌలర్




ప్రస్తుతం ఐపీఎల్ 2024 సీజన్ లో భాగంగా భారత్ లో క్రికెట్ సందడి నెలకొంది. అయితే ఈ సీజన్ లో బ్యాటర్లు రెచ్చిపోతున్నారు. ఎంతటి అనుభవజ్ఞ బౌలర్ అయిన సరే తగ్గేదే లేదు అంటూ బ్యాటర్స్ రెచ్చిపోతున్నారు. బాలు వేస్తే చాలు.. బాల్ బౌండరీ లైన్ అవతలపడేలా వీర బాదుడు బాధపడుతున్నారు. ఒకవైపు ఇలా ఉంటే టి20 క్రికెట్ చరిత్రలోనే సంచలనం నమోదయింది. ఇక ఈ విషయం సంబంధించి పూర్తి వివరాలు చూస్తే..టి20 క్రికెట్ లో తాజాగా ఓ పెను సంచలనం నమోదైంది. మహిళల టీ20 మ్యాచ్ ల్లో భాగంగా మంగోలియాతో జరిగిన మ్యాచ్ లో ఇండోనేషియా జట్టు బౌలర్ 'రొహ్మాలియా' ఒక్క పరుగు ఇవ్వకుండా ఏకంగా ఏడు వికెట్లు పడగొట్టింది. ఈ దెబ్బతో అంతర్జాతీయ టీ20 మ్యాచ్లో పురుషులు, మహిళలలో కూడా ఇవే అత్యుత్తమ గణాంకాలు. ఇంటర్నేషనల్ క్రికెట్ కమిటీ గుర్తింపు పొందిన ఏ జట్టు తరఫున ఇలాంటి గణాంకాలు ఇప్పటివరకు నమోదు కాలేదు. ఇప్పటి వరకు పురుషుల క్రికెట్ లో స్యాజ్రుల్ ఇద్రుస్ (4-1-8-7) పేరిట (టీ20ల్లో) అత్యుత్తమ గణాంకాలు ఉండగా.. మహిళల క్రికెట్ లో రొహ్మాలియాకు ముందు ఈ రికార్డుము నెదర్లాండ్స్ క్రికెటర్ ఫ్రెడ్రిక్ ఓవర్డిక్ (4-2-3-7) పేరిట ఉంది. అయితే ఇప్పుడు ప్రపంచ క్రికెట్ లో ఏ బౌలర్ పరుగులేమీ ఇవ్వకుండా 7 వికెట్లు తీసిన రికార్డ్స్ లేవు. రొహ్మాలియా తన కెరీర్ లోనే తన రెండో టీ20 మ్యాచ్ లోనే ఎవరికీ సాధ్యంకాని గణాంకాలను నమోదు చేసింది. ఇక ఆ మ్యాచ్ విషయానికొస్తే.. బాలీ బాష్ గా పిలువబడే టోర్నీలో ఇండోనేషియా, మంగోలియా జట్లు తలపడగా.. మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఇండోనేషియా నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 151 పరుగులు చేసింది. ఇక 152 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మంగోలియా.. రొహ్మాలియా (3.2-3-0-7) దెబ్బకి 16.2 ఓవర్లలో కేవలం 24 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ దెబ్బకి మంగోలియా ఇన్నింగ్స్ లో ఒక్కరంటే ఒక్కరు కూడా కనీసం రెండంకెల స్కోర్ తాకలేకపోగా.. ఎక్స్ట్రాలు టాప్ స్కోర్ (10) కావడం ఇక్కడ విశేషం.

# మహారాజాతో సై అంటే సై..

## 30 ఎయిర్ బస్ వైడ్ బాడీ విమానాల కొనుగోలుకు ఇండిగో ఆర్డర్




దేశీయ పౌర విమానయాన రంగంలో ఎయిర్ లైన్స్ మధ్య పోటీ మొదలైంది. టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియాతో పోటీ పడేందుకు ఇండిగో ముందుకు వచ్చింది. గతేడాది ఒకేసారి ఎయిర్ బస్ నుంచి 500 విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టడంతో చరిత్ర నెలకొల్పింది. తాజాగా మరో 30 వైడ్ బాడీ విమానాల కోసం ఎయిర్ బస్ కు ఆర్డర్ పెట్టింది. తద్వారా టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియాకు గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమైంది. వైడ్ బాడీ విమానాల కొనుగోలు చారిత్రాత్మక క్షణం అని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. కొత్త విమానాల కొనుగోలుతోపాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరో 70 ఎయిర్ బస్ ఏ350 విమానాల కొనుగోలు హక్కులు పొందామన్నారు. ఈ విమానాల కొనుగోలుతో ప్రపంచంలోని ప్రధాన గమ్యస్థానాలకు మెట్రో నగరాలను అనుసంధానిస్తామని ఇండిగో తెలిపింది.ప్రస్తుతం 350కి పైగా నారో బాడీ విమానాలు నడుపుతున్న ఇండిగో.. టర్కిష్ ఎయిర్ లైన్ష్ వద్ద బోయింగ్ 777 విమానాలను లీజుకు తీసుకుని నడుపుతున్నది. దేశంలో ప్రస్తుతం ఎయిర్ ఇండియా మాత్రమే ఏ350 విమానాలు కలిగి ఉంది. ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్.. వైడ్ బాడీ విమానాలు నడుపుతుండగా, స్పైస్ జెట్ కొన్ని విమానాలను లీజుకు తీసుకుని నడుపుతున్నది. ఈ తరుణంలో అంతర్జాతీయంగా తన ఉనికిని విస్తరించేందుకు ఎయిర్ బస్ నుంచి మరో 30 ఏ350-900 విమానాలను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ పెట్టింది. 2027 నుంచి ఈ విమానాల డెలివరీ ప్రారంభం అవుతుంది.

# రియల్‌మీ నుంచి నార్జో 70 సిరీస్ ఫోన్లు

## రూ.11,999 నుంచి షురూ..!




70 ఎ ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ నార్జో 70 సిరీస్ ఫోన్లను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ సిరీస్ ఫోన్లలో రియల్‌మీ నార్జో 70 5జీ, రియల్‌మీ నార్జో 70ఎక్స్ 5జీ ఫోన్లు ఉన్నాయి. రెండు ఫోన్లలోనూ 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా ఉంటాయి. రెండు ఫోన్లూ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ 5.0 ఓఎస్ వర్షన్‌పై పని చేస్తాయి. రెండు ఫోన్లకూ ఐపీ54 రేటెడ్ రెసిస్టెన్స్ ఉంటది. రెండు కలర్ ఆప్షన్లు, రెండు ర్యామ్ స్టోరేజీ ఆప్షన్లలో లభిస్తాయి.


**రియల్‌మీ నార్జో 70 5జీ స్పెషిఫికేషన్స్ ఇలా**

రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.14,999, 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999లకు లభిస్తాయి. మరోవైపు రియల్‌మీ నార్జో 70ఎక్స్ 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.11,999లకు లభిస్తాయి. రెండు ఫోన్లూ ఫారెస్ట్ గ్రీన్, ఐస్ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది.

రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ 5.0 స్కిన్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. మూడేండ్లు సెక్యూరిటీ అప్ డేట్స్, రెండేండ్లు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 240 టచ్ శాంప్లింగ్ రేటుతో 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీ ం (1080ఐ2400 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే ఉంటది. 1200 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. 6ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 7050 5జీ ఎస్వోసీ చిప్ సెట్ విత్ ఆర్మ్ మాలీ జీ68 జీపీయూ ఉంటది. డైనమిక్ ర్యామ్ ఫీచర్ తో వస్తున్న ఈ ఫోన్ లో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటది. 128 జీబీ ఇన్ బిల్ట్ స్టోరేజీ కెపాసిటీ గల ఈ ఫోన్ లో ఒక టిగా బైట్ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ కలిగి ఉంటుంది. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది. డ్యుయల్ స్టీరియో స్పీకర్స్ విత్ హీ-రెస్ ఆడియో సర్టిఫికేషన్, రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్ ఫీచర్ ఉంటాయి. రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ 45వాట్ల సూపర్ వూక్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. బ్యాటరీ సింగిల్ చార్జింగ్ తో 518 గంటల పాటు స్టాండ్ బైగా ఉంటుంది. 61 నిమిషాల్లో 100 శాతం చార్జింగ్ అవుతుంది.

# ఏటా 25 లక్షల కార్ల తయారీ

## భారత్‌లో హ్యుండాయ్ టార్గెట్.. ఇవీ కారణాలు..!





దక్షిణ కొరియా ఆటో దిగ్గజం హ్యుండాయ్ మోటార్ గ్రూప్.. భారత్‌లో ఏటా 15 లక్షల యూనిట్ల కార్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. భారత్‌లో హ్యుండాయ్, కియా ఇండియా మోడల్ కార్ల ఉత్పత్తి పెంచాలని నిర్ణయించినట్లు హ్యుండాయ్ మోటార్ గ్రూప్ ప్రతినిధి యుయిసున్ చుంగ్ చెప్పారు. తమ కంపెనీ మరిన్ని ఈవీ కార్లను విడుదల చేయాలని యోచిస్తున్నదన్నారు. భారత్‌లో తయారయ్యే కార్లను పొరుగు దేశాలకు ఎగుమతి చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు.గతేడాది జనరల్ మోటార్స్ నుంచి కొనుగోలు చేసిన పుణె ప్లాంట్ నుంచి ఈ ఏడాది ద్వితీయార్థంలో ఉత్పత్తి ప్రారంభించనున్నది. ఈ యూనిట్ లో ఏ కంపెనీ అయినా ఏటా రెండు లక్షల కంటే ఎక్కువ కార్లు తయారు చేయగల సామర్థ్యం ఉంటది. చెన్నై హ్యుండాయ్ యూనిట్ కలుపుకుంటే ఏటా 10 లక్షల పై చిలుకు కార్లను ఉత్పత్తి చేస్తుంది.

# రామాయణం కోసం శ్రమిస్తున్న రణ్‌బీర్



'యానిమల్'తో సూపర్ హిట్ అందుకున్న రణ్‌బీర్ కపూర్ తర్వాత సినిమా కోసం సిద్ధమవుతున్నారు. నితేశ్ తివారీ దర్శకత్వంలో భారీ వ్యయంతో రూపొందించనున్న 'రామాయణ'లో ఆయన లుక్ కోసం జిమ్‌లో శ్రమిస్తున్నారు. ఎంతోమంది సెలబ్రిటీల వ్యక్తిగత ట్రైనర్ శివోహం.. 'యానిమల్' నుంచి 'రామాయణ' వరకు రణ్‌బీర్ ఎంతో చమటోడ్చినట్లు రాసుకొచ్చారు. 'మూడు సంవత్సరాల నుంచి రణ్‌బీర్ ఎంతో కష్టపడుతున్నారు. జీవితంలో షార్ట్‌కట్‌లు తీసుకోవడం వల్ల సాధించేదేమీ లేదు. మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి తగిన ప్రణాళిక అవసరం. ఆయన సంకల్పం చాలా గొప్పది. మీతో ఇన్నేళ్ల నా ప్రయాణం మర్చిపోలేని జ్ఞాపకాలను ఇచ్చింది. తదుపరి బ్లాక్‌బస్టర్‌కు ముందుగానే శుభాకాంక్షలు' అని రాసుకొచ్చారు. 'యానిమల్' లుక్‌ను కొత్త ఫొటోతో పోలుస్తూ ఒక ఇమేజ్‌ను షేర్ చేశారు. దీనికి 'రామాయణ ది ఫిల్మ్' అనే హ్యాష్ ట్యాగ్‌ను జోడించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ లుక్ అదిరిపోయిందంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. ఇటీవలే రణ్‌బీర్ విలువిద్య నేర్చుకుంటున్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ చిత్రం కోసం ఆయన కొన్ని రోజుల పాటు మాంసాహారం, మద్యపానం మానేశారు. భారీ తారాగణంతో నిర్మిస్తున్న 'రామాయణ' అప్‌డేట్స్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కొన్ని నెలల పాటు ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకొన్న ఈ సినిమాకు సంబంధించి తాజాగా ముంబయిలోని ఓ స్టూడియోలో చిత్రీకరణ మొదలైంది. ఇందులోని నటీనటులు లుక్‌లు లీక్ కాకుండా ఉండేందుకు సెట్స్‌లోకి సెల్‌ఫోన్‌లను నిషేధించారు. దీనికి తెలుగు వెర్షన్ సంభాషణలు రాసే బాధ్యతను మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కు అప్పగించినట్లు సమాచారం. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి , రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మూడు భాగాలుగా దీన్ని విడుదల చేయాలని దర్శక నిర్మాతలు భావిస్తున్నారు. తొలి పార్ట్‌ను 2025 దీపావళికి తీసుకురావాలని ఎ÷-లాన్ చేస్తున్నారు.

# షాహిద్‌కు పెద్ద ఫ్యాన్‌ను..మృణాల్ ఠాకూర్



షాహిద్ కపూర్ హీరోగా దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కించిన చిత్రం 'జెర్సీ'. నాని కథానాయకుడి గా తెలుగులో వచ్చిన 'జెర్సీ' రీమేక్‌గా రూపొందింది. ఇందులో షాహిద్ సరసన మృణాల్ ఠాకూర్ నటించారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో ఆ సినిమాలోని ఓ సన్నివేశాన్ని గుర్తుచేసుకున్నారు.'నేను షాహిద్ కపూర్‌కు అభిమానిని. ఆయనతో కలిసి నటించే అవకాశం రాగానే వెంటనే ఓకే చెప్పాను. మొదటిరోజు షూటింగ్‌లో ఆయన నవ్వు చూస్తూ చాలాసేపు అలానే ఉండిపోయా. మీ నవ్వు తెరపై ఎలా ఉందో నిజంగా కూడా అలాగే ఉందని చెప్పాను. ఆయనతో నటించిన రోజులను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. మంచి కో-స్టార్. అంతపెద్ద స్టార్‌తో నటించాలంటే మొదట ఇబ్బందిగా అనిపించింది. వారం తర్వాత అలవాటుపడ్డాను. ఆ సినిమాలో ఒక సన్నివేశంలో నటించాలంటే చాలా భయపడ్డాను. అందులో షాహిద్ కపూర్‌ను కొట్టే సన్నివేశం చాలా కఠినమైనది. నేను నిదానంగా కొడతాను.. మీరు ఎడిట్ చేసుకోండి అని సూచించాను. దానికి దర్శకుడు అంగీకరించలేదు. ఈ సీన్‌కు షాహిద్ చాలా సపోర్ట్ చేశారు. 'మీ మాజీ బాయ్‌ఫ్రెండ్‌ను గుర్తుచేసుకుని నన్ను చెంపదెబ్బ కొట్టండి' అని సరదాగా చెప్పారు. ఆ సన్నివేశాన్ని కేవలం రెండు కెమెరాలతో చిత్రీకరించారు. మూడు గంటల సమయం పట్టింది' అని గుర్తుచేసుకున్నారు. ఇక మృణాల్ తనకు వచ్చిన అవకాశాల గురించి ఇటీవల మాట్లాడారు. తనను తాను నిరూపించుకొనే అవకాశాల కోసం ఎదురుచూసినట్లు చెప్పారు. తల్లి, అక్క పాత్రలు పోషించాల్సి వచ్చినా భయపడనన్నారు. సంవత్సరానికి 5 సినిమాల్లో నటించాలనే కోరికేం లేదని.. చేసిన ఒక్క చిత్రమైనా ప్రేక్షకులకు ఎప్పటికీ గుర్తుండిపోతే చాలన్నారు. తాజాగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఫ్యామిలీస్టార్'తో సందడి చేసిన మృణాల్ ప్రస్తుతం బాలీవుడ్‌లో ఒక సినిమా చేస్తున్నారు.

# మలయాళ సినిమాల హవా

టాలీవుడ్‌లో ప్రస్తుతం మలయాళ సినిమాల హవా నడుస్తుందన్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఏడాది వచ్చిన ప్రేమలు, మంజుమ్మెల్ బాయ్స్, భ్రమయుగం తెలుగులో మంచి కలెక్షన్లు సాధించాయి. చిన్న కాన్సెప్ట్‌తో తీసిన ఈ సినిమాలు కేవలం మలయాళ ప్రేక్షకులనే కాదు..అందర్నీ మెప్పిస్తున్నాయి.

అందుకే మనవాళ్లు మలయాళ సినిమాలను రీమేక్ చేయడంపై ఆసక్తి చూపిస్తున్నారు. అయితే మలయాళంలో సూపర్ హిట్ అయిన మరో సినిమా తెలుగు ఓటీటీలోకి రాబోతుంది. కరోనా సెకండ్ వేవ్ టైంలో మలయాళంలో వచ్చిన చిత్రం నయట్టు. 2021లో కరోనా వలన థియేటర్‌లు మూసి ఉండడంతో ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో నేరుగా విడుదలై మంచి హిట్ అందుకుంది. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ సినిమాను తెలుగులో కోటా బొమ్మాళిఅంటూ రీమేక్ చేశారు. అయితే కోటా బొమ్మాళి ప్రస్తుతం ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుండగా.. ఒరిజినల్ వెర్షన్ నయట్టును మళ్లీ తెలుగులోకి తీసుకువస్తుంది ఆహా. ఈ సినిమాను చుండూరు పోలీస్ స్టేషన్ అనే పేరుతో తీసుకువస్తుంది. ఏప్రిల్ 26 నుంచి ఆహాలో ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు ప్రకటించింది. ఇక సినిమా కథ విషయానికి వస్తే.. తాము చేయని హత్య కేసులో ముగ్గురు పోలీసు అధికారులు చిక్కుకుంటారు. ఈ కేసు నుంచి వాళ్లు బయటపడతారా? లేదా? చివరకు వాళ్ల జీవితం ఎలా మారింది? అనే కథాంశం చుట్టూ ఈ చిత్రం తిరుగుతుంది. కుంచాకో బోబన్, జోజు జార్జ్, నిమిషా సజయన్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మార్టిన్ ప్రక్కత్ దర్శకత్వం వహించాడు.

# వాణిజ్య ప్రకటనలతో మహేశ్ బాబు బిజీ



సూపర్‌స్టార్ మహేష్ సినిమాలు చేస్తూనే మరోపక్క వాణిజ్య ప్రకటనలు, వ్యాపారాలతోనూ బిజీగా ఉన్నారు. ఇప్పటికే ఆయన హైదరాబాద్‌లో ఏషియన్ సంస్థతో కలిసి ఏఎంబి సినిమాస్ పేరుతో మల్టీప్లెక్స్‌ని నిర్వహిస్తున్నారు. ఏషియన్ మహేష్ బాబు మల్టీప్లెక్స్ అనగానే ఒక ల్యాండ్ మార్క్ అయిపోయింది. ఇప్పుడు మహేష్ బాబు తన బిజినెస్‌ని మరింత పెంచుతున్నారు. మరోసారి ఏషియన్ సంస్థతో కలిసి ఇదే ఏఎంబి పేరుతో బెంగళూరులో మల్టీప్లెక్స్ మొదలు పెట్టబోతున్నారు. ఇక ఈ మల్టీప్లెక్స్ నిర్మాణానికి సంబంధించిన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఏషియన్ సంస్థ ఒక అధికారిక ప్రకటన రిలీజ్ చేసింది. ఈ పూజా కార్యక్రమాలలో ఏషియన్ సంస్థ చీఫ్ సునీల్ నారంగ్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులు, కన్నడ నిర్మాత రాక్‌లైన వెంకటేష్ ఉన్నాయి. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అయితే మహేష్‌బాబు కుటుంబ సభ్యులు ఎవరూ ఈ వేడుకలో పాల్గొనలేదు. 'నమ్మ బెంగళూరు ఆట చూస్తావా? మీ అభిమాన ఎఎంబీ సినిమాస్ ఇప్పుడు బెంగళూరులో అడుగుపెట్టబోతోంది. నేడే పూజా కార్యక్రమాలు జరిగాయి' అని ఎఎంబీ సినిమాలో అధికారిక ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన పోస్ట్‌కు మహేష్ రీపోస్ట్ చేశారు.

# గోట్ సినిమా కోసం శ్రీలీలకు ఆఫర్ ?



దర్శకుడు వెంకట్ ప్రభు సినిమాలకు ఓ ప్రత్యేకత ఉంటుంది. టెక్నికల్‌గా హైలో ఉంటుంది. స్క్రీన్ మొత్తం నటీనటులు కనిపిస్తారు. విజయ్‌తో ఆయన తెరకెక్కిస్తున్న గోట్ చిత్రంలోనూ ఇవి కొనసాగుతున్నాయని టీమ్ చెబుతోంది. ఈ చిత్రం తర్వాత తన 69వ చిత్రం చేసి విజయ్ నటనకు స్వస్తి పలకనున్నారనే టాక్ కొంతకాలంగా వినిపిస్తోంది.వెంకట్‌ప్రభు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఏజీఎస్ ఎంటర్‌టెయిన్‌మెంట్ సంస్థ భారీ బ్జడెట్‌తో నిర్మిస్తోంది. నటి మీనాక్షి చౌదరి, స్నేహ, లైలా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ప్రశాంత్, ప్రభుదేవా, వైభవ్, ప్రేమ్‌జీ, మైక్ మోహన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉంది. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 5న వినాయక చవితి సందర్భంగా విడుదల చేయనున్నట్లు యూనిట్ వర్గాల నుంచి సమాచారం. అయితే ఈ చిత్రం గురించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తోంది. ఇందులో ఓ పత్యేక పాత్రలో త్రిష తళుక్కుమన బోతున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడా స్పెషల్ అప్పీరియన్స్‌ను ఇవ్వడానికి టాలీవుడ్ క్రేజీ నటి శ్రీలీలతోచర్చలు జరుగుతున్నట్లు మరో వార్త సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోంది. అంతే కాదు. ఇందులో శ్రీ లీలకు ప్రత్యేకంగా ఒక పాట కూడా ఉందని తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా రాలేదు. ఇదే నిజం అయితే శ్రీలీల కోలీవుడ్ ఎంట్రీ చిత్రం గోట్ అవుతుంది. అలాగే తమిళ స్టార్ అజిత్‌తో జత కట్టడానికి రెడీ అవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# షాహిద్‌ను డైరెక్ట్ చేయనున్న వంశీపైడిపల్లి



బాలీవుడ్ నటుడు షాహిద్ కపూర్ తెలుగు దర్శకులతో సినిమాలు ప్లాన్ చేస్తున్నాడు. ఇప్పటికే షాహిద్ కపూర్ సందీప్ రెడ్డి వంగాతో 'కబీర్ సింగ్', గౌతమ్ తిన్ననూరితో 'జెర్సీ' చేశాడు. ఈ రెండు సినిమాలు తెలుగు రీమేక్ లే కావడం విశేషం. వాటిలో 'కబీర్ సింగ్' బ్లాక్ బస్టర్ గా నిలవగా.. 'జెర్సీ' మాత్రం విమర్శకుల ప్రశంసలు అందుకున్నప్పటికీ, బాక్సాఫీస్ దగ్గర ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. అయితే ఈ సినిమాల అనంతరం షాహిద్ మరో టాలీవుడ్ దర్శకుడిని లైన్‌లో పెట్టినట్లు తెలుస్తుంది.'బృందావనం, 'ఎవడు', 'మహర్షి, 'వారసుడు' సినిమాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న వంశీ పైడిపల్లి తో షాహిద్ తన నెక్ట్స్ మూవీ చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీనికి సంబంధించి షాహిద్‌తో సంప్రదింపులు జరుపగా ఓకే చెప్పినట్లు తెలుస్తుంది. పాన్ ఇండియా మూవీగా రూపొందనున్న ఈ చిత్రానికి దిల్ రాజ్ నిర్మాతగా వ్యవహారించనున్నట్లు సమాచారం. ఇక ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# బోయపాటి శ్రీనుకు అల్లు అరవింద్ టీం బర్త్ డే విషెస్




బాలకృష్ణతో యాక్షన్ సినిమాలు చేయాలంటే ఠక్కున గుర్తొచ్చే డైరెక్టర్ బోయపాటి శ్రీను భద్ర సినిమాతో డైరెక్టర్ కమ్ రైటర్‌గా ఇండస్ట్రీకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చి.. బాలకృష్ణతో సింహా సినిమా తెరకెక్కించి ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టాడు. ఆ తర్వాత అల్లు అర్జున్, ఎన్టీఆర్, రాంచరణ్‌తో సినిమాలు చేసినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది.మళ్లీ బాలకృష్ణతో లెజెండ్, అఖండ సినిమాలతో మాస్ డైరెక్టర్‌గా తన ఇమేజ్‌ను పదిలం చేసుకున్నాడు. మాస్ యాక్షన్ సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచే బోయపాటి శ్రీను పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, గీతాఆర్ట్స్ టీం బోయపాటి శ్రీనుతో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసింది.దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. బోయపాటి ప్రస్తుతం స్కంద 2, అఖండ 2 ప్రాజెక్టులను లైన్‌లో పెట్టాడు. వీటిలో ఏ ప్రాజెక్టు ముందు సెట్స్‌పైకి వెళ్తుందనేది చూడాలి మరి.

# సత్యభామ నుంచి కాజల్, నవీన్ చంద్ర కల్లారా సాంగ్



అందం, అభినయంతో కోట్లాదిమంది ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది టాలీవుడ్ కలువ కళ్ల భామ కాజల్ అగర్వాల్ గ్లామరస్ పాత్రలతో అదరగొట్టిన కాజల్ ఇప్పుడు సత్యభామ గా ఎంటర్‌టైన్ చేసేందుకు వస్తోన్న విషయం తెలిసిందే. 60గా తెరకెక్కుతున్న సత్యభామ నుంచి ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్ గ్లింప్స్.. నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.మేకర్స్ ముందుగా అందించిన అప్‌డేట్ ప్రకారం కల్లారా సాంగ్‌ను లాంఛ్ చేశారు. నవీన్‌చంద్ర, కాజల్ జర్నీతో సాగే ఈ పాటను శ్రేయాఘోషల్ పాడింది. శ్రేయాఘోషల్ మృదువైన వాయిస్‌తో సాగే ఈ పాట మ్యూజిక్ లవర్స్‌ను ఇంప్రెస్ చేయడం పక్కా అని తెలిసిపోతుంది. క్రైం థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని సుమన్ చిక్కాలా డైరెక్ట్ చేస్తున్నాడు.మేకర్స్ రీసెంట్‌గా కాజల్ స్టైలిష్ గన్ లోడ్ చేసి పేలుస్తున్న విజువల్స్‌తో డిజైన్ చేసిన వీడియోను షేర్ చేస్తూ.. సినిమాను మే 17న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ చిత్రాన్ని శశి కిరణ్ టిక్కా నిర్మిస్తున్నారు. కాజల్ భయంతో పరిచయం లేని సత్యభామ అనే పోలీసాఫీసర్‌గా కనిపించబోతున్నట్టు గ్లింప్స్, టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు డైరెక్టర్. కాజల్ అగర్వాల్ ప్రస్తుతం శంకర్, కమల్ హాసన్ కాంబినేషన్‌లో వస్తోన్న పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2తోపాటు హిందీలో ఉమ చిత్రంలో నటిస్తోంది.

# ఓదెల 2 నుంచి శివశక్తి ఎక్జయిటింగ్ న్యూస్ ఆన్ ది వే.. !




సంపత్ నంది బ్లాక్ బస్టర్ ప్రాజెక్ట్ ఓదెల రైల్వే స్టేషన్ చిత్రానికి కొనసాగింపుగా వస్తున్న చిత్రం ఓదెల 2 మిల్కీ బ్యూటీ తమన్నా లీడ్ రోల్‌లో నటిస్తోంది. మహాశివరాత్రి సందర్భంగా ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా స్పెషల్ లుక్ షేర్ చేయగా.. శివశక్తి లుక్ నెట్టింటిని షేక్ చేస్తోంది. ఓదెల 2లో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించబోతుందని మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చేశారు. తాజాగా మరో ఆసక్తికర వార్త వస్తుందని తెలియజేశారు.

# షూట్‌లో ధనుష్, రష్మిక మందన్నా

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ కుబేర ఙ%51గా వస్తోన్న ఈ మూవీకి టాలీవుడ్ డైరెక్టర్ శేఖర్‌కమ్ముల దర్శకత్వం వహిస్తున్నాడు. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. అక్కినేని నాగార్జున కీలక పాత్రలో నటిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా షూటింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది.ప్రస్తుతం ముంబైలో భారీ షెడ్యూల్ షూట్ షురూ మొదలైంది. తాజా సమాచారం ప్రకారం ధనుష్, రష్మిక మందన్నాపై వచ్చే కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తోంది శేఖర్ కమ్ముల టీం. ధనుష్ సూట్‌లో, రష్మిక మందన్నా బాడీగార్డ్స్ అండ్ టీం

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com